

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

epaper : https://varthaprabha.com

Circulated Telangana & Andhra Pradesh States


సంపుటి : 23 | సంచిక : 118 | ది.13-7-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## సుప్రీంకోర్టుకు 75 ఏళ్లు.. రూ.75 వెండి నాణెం

**న్యూఢిల్లీ, జూలై 12 (వార్తాప్రభ) :** సుప్రీంకోర్టు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రూ.75 వెండి నాణెం విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. ఈ మేరకు ఆర్థికశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. 99.9% వెండితో తయారు చేసే ఈ నాణెం 40 గ్రాముల బరువు ఉంటుంది. ఒకవైపు అశోకస్థూపం, మరోవైపు సుప్రీంకోర్టు చిత్రాలు ఉంటాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రూ.150 నాణెం విడుదల చేయాలని నిర్ణయించారు.

# గత ప్రభుత్వ తీరుతో కాంట్రాక్టర్లూ ముందుకు రావడం లేదు

● వైసిపి ప్రభుత్వం కనీసం గుంతలు పూడ్చలేదు ● గుంతలు పూడ్చేందుకు తక్షణం రూ.300 కోట్లు అవసరం ● ఆర్ అండ్ బి సమీక్షలో ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు ● అత్యవసర పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశం ● రోడ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీపై అధికారులు, ఐఐటి ప్రొఫెసర్లతో ముఖ్యమంత్రి సమీక్ష



**అమరావతి,జూలై 12 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, దీంతో వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారని సీఎం అన్నారు. ఈ పరిస్థితిని మార్చే పనులు మొదలు కావాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల దుస్థితి, నిధుల అవసరం, ప్రస్తుతం ఉన్న సమస్యలపై సీఎంకు అధికారులు వివరించారు. నాడు రోడ్ల మరమ్మతులపై కనీస మొత్తంలో కూడా నిధులు ఖర్చు చేయలేదని సీఎంకు అధికారులు తెలి పారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లు కూడా నేడు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. రాష్ట్రంలో 4,151 కిలోమీటర్ల మేర రోడ్లపై పాత్ హోల్స్ (గుంతలు) సమస్య ఉందని అధికారులు వివరించారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కిలోమీటర్లు మేర ఉన్నాయని సిఎంకు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. వీటి కోసం కనీసం రూ.300 కోట్ల నిధులు అవసరం అని తెలిపారు. పాత్ హోల్స్ పూడ్చే పనులు వెంటనే చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అత్యంవసరంగా బాగు చేయాల్సిన రోడ్లపైనా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. వెంటనే టెండర్లు పిలిచి అత్యవసర పనులు చేపట్టాలని ఆదేశించారు.

**సాంకేతిక అంశాలపై నిపుణులతో చర్చ..** రోడ్ల మరమ్మతులు, నిర్మాణంలో కొత్త, మెరుగైన సాంకేతికతను వినియోగించే విషయంపై సమీక్షలో చర్చించారు. తిరుపతి ఐఐటి, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, ప్రభుత్వ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో, మన్నిక ఉండేలా రోడ్ల నిర్మాణానికి జరిగిన పరిశోధనల వివరాలను సమీక్షలో సీఎంకు తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో కాకుండా పలు రకాల మెటీరియల్స్ ఉపయోగించి రోడ్ల నిర్మాణం చేపడితే కలిగే ప్రయోజనాలపై చర్చించారు. నేల తీరు, ట్రాఫిక్ రద్దీ, వర్షాలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. వర్షాకాలంలో కూడా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టే సాంకేతికపైనా నిపుణులు సాధ్యాసాధ్యాలను వివరించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తీర ప్రాంత కోత ప్రమాద నివారణపై ప్రత్యేక దృష్టి

● తీర ప్రాంత నిర్వహణపై ఎన్.సి.సి.ఆర్. రూపొందించిన ప్రణాళిక విడుదల చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● తీర ప్రాంత నిర్వహణకు ఎన్.సి.సి.ఆర్., ఏపీసీజడ్ఎంఏల మధ్య అవగాహన ఒప్పందం



**విజయవాడ,జూలై 12 (వార్తాప్రభ) :** రాష్ట్రానికి 973 కి.మీ.కిపైగా ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం ఒక వరం... తీర ప్రాంత సంరక్షణ, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో సముద్రపు కోత అనే ఆందోళన కలిగిస్తోందని, కోత ప్రమాదాన్ని నివారించేందుకు ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఇటీవల ఉప్పాడ తీరంలో కోతపై సమీక్షించి నిపుణులతో చర్చించామనీ, రాష్ట్రంలోని తీరం వెంబడి కోత సమస్య ఎక్కడెక్కడ ఉంది, రక్షణ చర్యల గురించి అధ్యయనం చేయాలని ఆదేశాలిచ్చామని తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి తన నివాసంలో తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికను విడుదల చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టర్ రీసెర్చ్ (ఎన్.సి.సి.ఆర్.) నిపుణులు ఈ ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళిక తీర ప్రాంతంలో తీర ప్రాంతాల కోత, కెరటాల శక్తి తగ్గింపుతోపాటు కోత, కెరటాల తీవ్రత నుంచి వచ్చే ప్రమాదాలను తగ్గించేందుకూ ఉపయోగపడుతుందని ఎన్.సి.సి.ఆర్. నిపుణులు తెలిపారు. కొత్త ఓడ రేవులు, ఫిషింగ్ హార్బర్లు లాంటి వాటి కోసం అనువైన ప్రదేశాలు ఎంచుకోవడానికి ఈ ప్రణాళిక దోహదపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎన్.సి.సి.ఆర్., ఆంధ్ర ప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీలు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సమావేశంలో పీసీబీ సభ్య కార్యదర్శి బి.శ్రీధర్, అటవీ శాఖ ఉన్నతాధికారులు శరవణన్, డా.పి.వి చలపతిరావు, ఎన్.సి.సి.ఆర్. శాస్త్రవేత్తలు డా.ఎం.వి.రమణమూర్తి, వి.రామనాథన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు.. మంత్రి టి.జి భరత్



**విశాఖపట్నం,జూలై 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌కు సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. రాష్ట్రానికి పెట్టబడులు తీసుకురావడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్‌లో ఆయన పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రముఖులు, సీఐఐ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరినట్లు మంత్రి తెలిపారు. పారిశ్రామికవేత్తలకు మెరుగైన రాయితీలు ఇవ్వడంతో పాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ముందుంటామన్నారు. వ్యాపారాన్ని సులభతరం చేయడం ( ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ) పై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి పాలసీని తయారుచేస్తామని మంత్రి టి.జి భరత్ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాకనే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, సీఐఐ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ఎక్కేద్దాం

● టిడిపిలో చేరేందుకు వైసిపి ఎమ్మెల్సీలు మొగ్గు ● మంత్రుల చుట్టూ నేతల ప్రదక్షిణలు ● ఆచి తూచి అడుగులు వేస్తున్న టీడీపీ నేతలు

(ఇస్కా రాజేష్ బాబు)




**అమరావతి, జూలై 12 (వార్తాప్రభ) :** వైసీపీ నేతలు ఫ్యాన్ గాలి నుంచి సైకిల్ ఎక్కేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఐదేళ్ల పాటు అధికార పార్టీ చెంతన చేరితే తమ వ్యాపారాలతో పాటు పనులు సులువుగా చక్కబె ట్టుకునేందుకు అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. అధికారంలో ఉన్న సమయంలో చేసిన అక్రమాలు , కేసుల బాధ నుంచి తప్పించుకునేందుకు సులభమవుతుందని ఆలోచిస్తున్నారు. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రం పార్టీ క్రమశిక్షణ కట్టు తప్పకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎవరైనా పార్టీలోకి రావాలనుకు న్నా నేతలతో చర్చించిన తరువాతనే నిర్ణయం ఉంటుందని కుండబద్దలు కొడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు తమకు తెలిసిన నేతల ద్వారా ప్రయత్నాలను సాగిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో పూర్తిస్థాయి మెజారిటీతో కొనసాగుతోంది. శాసనసభలో ఏ బిల్లు అయినా సులభంగా పాస్ చేసుకునే బలం కూటమికి ఉంది. గత ఐదేళ్లు అధికారాన్ని అనుభవించిన వైసీపీ దారుణ పరాభవంతో 11 సీట్లకు మాత్రమే పరిమితమైంది. అయితే, వైసీపీకి శాసనమండలిలో మాత్రం బలం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఏవైనా కీలక బిల్లులను పాస్ చేయించుకోవాలంటే శాసన మండలిలో కూడా ఆమోదం తప్పనిసరి. ప్రస్తుత పరిస్థితుల్లో శాసనమండలిలో వైసీపీకి బలం ఉండడంతో అధికార కూటమి ప్రభుత్వానికి కొంత ఇబ్బంది తప్ప దు అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కూటమి నేతలు శాసన మండలలోనూ బలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలు స్తోంది. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్న పలువురు ఎమ్మెల్సీలపై టిడిపి దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గడిచిన ఐదేళ్లు అధికారం ఉన్నప్పటికీ తమను కనీసం పట్టించుకోలేదన్న భావన చాలా మంది ఎమ్మెల్సీలలో ఉంది. అలాంటి వారంతా ఇప్పుడు అధికార తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అటువంటి వారిపైన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి చేర్చుకునేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు.

**మంత్రుల ద్వారా ఎమ్మెల్సీల రాయబారం :** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీలుగా ఉన్నప్పటికీ కనీసం గౌరవం, గుర్తింపు దక్కకపోవడం పట్ల అవమాన భారంతో ఉన్న పలువురు ఎమ్మెల్సీలు ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సంసిద్ధులవుతున్నారు. ఈ క్రమంలోనే తమకు సన్నిహితంగా ఉండే మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా టిడిపిలో చేరేందుకు రాయబారాలను పంపుతున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్సీలు ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులను కలిసి తమ ఆలోచనలను వారికి తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీకి చెందిన కీలక నేతలు, మంత్రులను కలిసి మాట్లాడినట్లు చెబుతున్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అధికారంలో ఉన్న ఐదేళ్లు తమకు ప్రాధాన్యం ఇవ్వలేదని, ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి ఉద్ధరించామన్నట్టుగా చూశారని ఓ ఎమ్మెల్సీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం గమనార్హం. అధికారంలో ఉన్నంతకాలం జగన్ తమతో ఒక్కసారి కూడా ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడిన దాఖలాలు లేవని అసంతృప్త ఎమ్మెల్సీలు ప్రస్తావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత మాత్రమే జగన్ మోహన్ రెడ్డి తమతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇప్పుడు కూడా తమ అవసరం వచ్చింది కాబట్టి పిలిచారని, అది కూడా తమ గురించి కాకుండా మండలిలో తన కోసం నిలబడాలని చెప్పినట్లు పలువురు ఎమ్మెల్సీలు వ్యాఖ్యానిస్తున్నారు.

**అదే బాటలో మరింత మంది ఎమ్మెల్సీలు :** ప్రస్తుతం ఐదుగురు ఎమ్మెల్సీలు తమకు తెలిసిన మంత్రుల ద్వారా టిడిపిలో చేరేందుకు రాయబారాలు నెరపుతున్నారు. ఇదే ఆలోచనలో మరింత మంది ఎమ్మెల్సీలు ఉన్నట్లు చెబుతున్నారు. కొంతమంది టిడిపి మంత్రుల ద్వారా పార్టీలో చేరేందుకు అవకాశం కల్పించాలంటూ కోరుతున్నారు. మరి కొంతమంది వచ్చి కలుస్తామంటూ మంత్రులకు వర్తమానాన్ని పంపిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ మద్దతుతో గెలిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో కూడా ఇద్దరూ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకునే విషయంలో తెలుగుదేశం పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. గడిచిన ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించిన, ఇబ్బందులకు గురి చేసిన వారి విషయంలో మాత్రం తెలుగుదేశం పార్టీ కఠినంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అటువంటి నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు చంద్రబాబు కూడా ఆసక్తి చూపించడం లేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీలో ఎమ్మెల్సీలుగా ఎన్నికై ఎన్నికల సమయంలో ఆయా స్థానాలకు రాజీనామా చేసి పలువురు టిడిపిలో చేరారు. వీటిలో రెండు స్థానాలకు కొద్ది రోజుల కిందట అధికారులు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే వైసీపీ నుంచి అభ్యర్థులెవరు నామినేషన్ దాఖలు చేయకపోవడంతో టిడిపి నుంచి సి రామచంద్రయ్య, జనసేన నుంచి హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మైలవరం లో మెడికల్ దందా..!

● బ్రాండెడ్ పేరుతో నాసిరకం మందులు ● వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందు ల పంపిణీ ● కొన్న వాటికి బిల్లులూ ఇవ్వడం లేదు ● ఎంఆర్పీ కంటే అధిక ధరకు విక్రయం ● అమలు కానీ ఫార్మా చట్టాలు ● మామూళ్ల మత్తులో డ్రగ్స్ కంట్రోల్ అధికార యంత్రాంగం





ఫార్మా చట్టాలకు విరుద్ధంగా మందుల దందా యథేచ్ఛగా సాగుతోంది.ప్రజల ఆరోగ్యంతో మెడికల్ మాఫియా చెలగాటమాడుతోంది. మందుల చీటిలేకున్నా పరవాలేదు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉన్నప్పటికీ మెడికల్ షాప్ సిబ్బంది చెప్పిందే వేదం.ఆ మందు ఈ మందు అనే తేడా లేదు. వైద్యుడి రాసిన చీటి లేకుండానే బ్రాండెడ్ పేరిట అసలు మందులతోపాటు నకిలీ మందు లను మెడికల్ షాపుల నిర్వాహకులు యథేచ్ఛగా అమ్మేస్తున్నారు. రోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని ఎంఆర్పీ రేటు కంటే ఎక్కువ ధరకు అమ్ముతు న్నారు.రోగులు కొన్న మందులకు బిల్ కూడా ఇవ్వటం లేదు. ఇదీ మైలవరం నియోజకవర్గంలోని మైలవరం పట్టణం లో మెడికల్ షాపులు చేస్తున్న మాపియా మాయాజాలం.

**మైలవరం,జూలై 12 (వార్తాప్రభ) :** రోగులను పరీక్షించి వ్యాధిని నిర్ధారించి వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు అమ్మాలి.కాని ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకున్నా రోగి ఏ మందు అడిగితే అది ఇచ్చేస్తున్నారు. వినియోగదారులకు అమ్మే మందులకు ఎలాంటి బిల్లులు ఇవ్వటం లేదు.ఒకవేళ ఆ మందులు వికటిస్తే తాము అమ్మలేదని బుకాయిస్తు న్న ఘటనలు నిత్యకృత్య మయ్యాయి. మందులను హోల్సేల్ వ్యాపారులు రిటైల్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముతున్నారు.అసలు మందుల ధరల కంటే రెండో రకం మందుల ధరలు దాదాపు 70శాతం తక్కువ ధరకు మెడికల్ షాపులకు లభిస్తున్నాయి.ఈ నాసిరకం ఔషధాలను బ్రాండెడ్ మెడిసిన్ ధరలతో రోగులకు అంటగడు తున్నారు.కొన్ని ఫార్మా ఉత్పత్తి కంపెనీలు,మెడికల్ షాపులు అయితే తాము తయారు చేసిన మందులనే రాసేలా వైద్యులకు నజరానాలు ఇస్తున్నట్లు వినికిడి.

**ఫార్మాసిస్టు లు లేకుండానే మెడికల్ షాపులు:** మెడికల్ షాపును నెలకొల్పాలంటే ఔషధ నియంత్రణ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి.మెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే ఫార్మసీ సర్టిఫికెట్ అవసరం ఉంటుంది. ఆ సర్టిఫికెట్ ఆధారంగానే ఔషధ నియంత్రణశాఖ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే పార్మసీ సర్టిఫికెట్ లేకున్నా,ఇతర నిబంధనలు పాటించకుండానే కొత్త మెడికల్ షాపులకు ఔషధ నియంత్రణశాఖ లైసెన్సులు ఇస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఫార్మసీ చదివాక ఉన్నత చదువులు చదివేవారి సర్టిఫికెట్ల ను అద్దెకు తీసుకుని లైసెన్సు కోసం దరఖాస్తు చేస్తున్నారు. సర్టిఫికెట్లో ఉన్న ఫార్మాసిస్టు పేరుతోనే లైసెన్సు మంజూరవుతోంది.సదరు పార్మాసిస్టు మెడికల్ షాపులో తప్పని సరిగా ఉండాలి. ఒక్కసారి అనుమతి వచ్చాక ఫార్మాసిస్టు ఆ మెడికల్ షాపులో కనిపించడం లేదు.అవగాహన లేనివారి తో మందుల అమ్మకాలు జరుపుతున్నారు.మెడికల్ షాపు పేరిట లైసెన్సు తీసుకుని మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నడుపుతున్నారు.

**నియంత్రణ లేకపోతే అనర్థాలే :** మెడికల్ షాపులపై నియంత్రణ లేకాపోతే అనార్థాలే అం టున్నారు వైద్యనిపుణులు.వైద్యుడి ప్రిస్క్రి ప్షన్ లేకుండానే కౌంటర్ సేల్స్ యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.మెడికల్ షాపు ఒకరి పేరు మీద ఉంటే అందులో రోగులకు మందులు అమ్మేవారు మరొకరు. మందులు అమ్మేవారికి ఎలాంటి పార్మాసీ క్వాలిఫికేషన్ కాని, ఔషధాలపై కనీస అవగాహన ఉండటం లేదు. ప్రిస్క్రిప్షన్ లో వైద్యుడు బ్రాండెడ్ మందులు రాసినా ఆ పేరుతో తమ వద్ద ఉన్న రెండో రకం మందులనే మెడికల్ షాపుల యజమానులు అంట గడుతు న్నారని రోగులు ఆరోపిస్తున్నారు. నాసిరకం మందులు వాడటం వాడకం తో వ్యాధి తగ్గకపోగా ఒకోసారి ప్రాణాల కే ప్రమాదమేర్పడుతోందని అంటున్నారు. ఇప్పటికైనా ఔషధ నియంత్రణశాఖ అధికారులు మెడికల్ షాపులలో తనిఖీ లు నిర్వహించి నిబంధనలు పాటించని మెడికల్ షాపుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఐ & పి.ఆర్. డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్షు శుక్లా

● 2013 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి హిమాన్షు శుక్లా ● హిమాన్షు శుక్లాకు ఘన స్వాగతం పలికిన ఐ అండ్ పీఆర్ అధికారులు ● పుష్పగుచ్ఛాలతో అభినందలు తెలిపిన ఉద్యోగులు, సిబ్బంది ● గతంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు ● సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న హిమాన్షు శుక్లా ● సంక్షోభాలను సవాళ్లుగా తీసుకుని, సమస్యకు పరిష్కారం చూపించడంలో తనదైన ముద్ర వేసిన హిమాన్షు శుక్లా



**విజయవాడ,జూలై 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా 2013 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి హిమాన్షు శుక్లా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండవ అంతస్తులోని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో మధ్యాహ్నం ఆయన డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం హిమాన్షు శుక్లా ఐ అండ్ పీఆర్ అధికారులతో సమావేశమై శాఖాపరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమాచార, పౌర సంబంధాల శాఖకు డైరెక్టర్ గా రావడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు ఐ అండ్ పీఆర్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హిమాన్షు శుక్లాకు ఘనస్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, తేళ్ల కస్తూరి, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఓ.మధుసూధన, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్లు సి.వి. కృష్ణారెడ్డి, నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.భాస్కర్ నారాయణ, జీవీ. ప్రసాద్, వెంకటరాజు గౌడ్, ఎఫ్ డీసీ జనరల్ మేనేజర్ శేష సాయి, ఐ అండ్ పీఆర్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**13-7-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : సప్తమి ప.3.06 వరకు

నక్షత్రం : హస్త సా.7.15 వరకు

వర్జ్యం : తె. 4.12 లగా..

దుర్ముహూర్తం : ఉ.5.38 - 7.22 వరకు

రాహుకాలం : ప.8.53-10.31 వరకు

మంచి సమయం : ప. 9.40 నుండి 10.40 వరకు

సూర్యోదయం : 5.38కి

సూర్యాస్తమయం : 6.39కి


వార్తాప్రభ తెలుగు దినపత్రిక

జూలై 1 నుంచి శుభారంభం

క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661

● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మీరు చేసే పనుల్లో వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఇది మీ ముందుకు వెళ్లే మార్గాన్ని సులభతరం చేస్తుంది. మీ సహోద్యోగులు వారి మానసిక స్థితిని పాడు చేయొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబంలో కొన్ని శుభకార్యాలు నిర్వహించే అవకాశం ఉంది. పిల్లల భవిష్యత్తు గురించి ఈరోజు కొంత ఆందోళన ఉండొచ్చు. మీ వ్యాపారాలు ఈరోజు కొత్తగా ఊపందుకునే అవకాశం ఉంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు వ్యాపారానికి సంబంధించి కొంత దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఈరోజు మీరు చేసే ప్రయాణం ఆహ్లాదకరంగా, లాభదాయకంగా ఉంటుంది. ఈరోజు సామాజిక సేవలో మీ ఆసక్తి పెరుగుతుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అకస్మాత్తుగా భారీ మొత్తంలో డబ్బును పొందే అవకాశాలు ఉన్నాయి. ఇది మీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తుంది. మీరు ఎక్కడైనా పెట్టుబడి పెట్టాలనుకుంటే, ఈరోజు సమయం అనుకూలంగా ఉంటుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో రాజకీయ రంగంలో ఉండే వారికి ఆశించిన ఫలితాలొస్తాయి. పిల్లల పట్ల బాధ్యత కూడా ఈరోజు నెరవేరుతుంది. మీ కొన్ని పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నట్లయితే, ఈ రోజు దాన్ని పూర్తి చేసే అవకాశం ఉంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. మీకు తండ్రి సలహా అవసరం పడుతుంది. ఈరోజు మీ శక్తి సామర్థ్యాల మేరకు దానధర్మాలు చేస్తారు. మరోవైపు మీ శత్రువులు బలంగా ఉంటారు.

**తులా రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు పొందే అవకాశం ఉంది. వ్యాపారులకు కొత్త ఆదాయ వనరులు లభించే అవకాశం ఉంది. ఇది మీ ఆర్థిక స్థితిని కూడా బలోపేతం చేస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ మాటలపై నియంత్రణ పాటించాలి. ఉద్యోగులకు ఈరోజు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. వ్యాపారులకు నష్టాలు ఎదురయ్యే అవకాశం ఉంది. మరోవైపు ఈరోజు కుటుంబ జీవితంలో ఆహ్లాదకరంగా ఉంటుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు ఆర్థిక లావాదేవీల్లో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీకు రావాల్సిన బకాయిలు నిలిచిపోయే అవకాశం ఉంది. మరోవైపు మీరు కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది. దీంతో మీ ఆర్థిక పరిస్థితి బలపడుతుంది. ఈ కారణంగా మీ భవిష్యత్తు గురించి తక్కువ ఆందోళన చెందుతారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు ఏదైనా ఆస్తిని కొనుగోలు చేయాలనుకుంటే, దానిని కొనుగోలు చేసే లేదా విక్రయించే ముందు అన్ని చట్టపరమైన అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి, ఏదైనా సంతకం చేసే ముందు జాగ్రత్తగా ఆలోచించాలి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులకు మానసికంగా ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. ఈరోజు మీరు కొన్ని శుభవార్తలను వినొచ్చు. దీని వల్ల మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. మీ తల్లిదండ్రుల సలహా, ఆశీర్వాదంతో, మీ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది.

# బియ్యం అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు

- పోర్టులో అక్రమాల నిరోధానికి చెక్ పోస్టు
- 215 కోట్ల విలువైన 51వేల 427 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్
- కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి




**కాకినాడ, జూలై 12 (వార్తాప్రభ) :** పేదల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం రిసైక్లింగ్ ద్వారా అక్రమ మార్గాలకు తరలిపోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా, తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వివేకానంద-పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రజా పంపిణీకి నిర్దేశించిన బియ్యం రిసైక్లింగ్, ఎగుమతులపై గత 15 రోజులుగా జిల్లాలో నిర్వహిస్తున్న రైస్ మిల్లులు, గొడౌన్లపై జరిపిన దాడులు, నిల్వల జప్తు, అక్రమ కార్యకలాపాల నిరోధానికి చేపడుతున్న కార్యాచరణ, వ్యవస్థలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ గురించి అందిన సమాచారాల ఆధారంగా గడచిన 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా 119 రైస్ మిల్లులు, 76 పెద్ద గొడౌన్లను జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రతీ మిల్లుకు సంబంధించిన బియ్యం నిల్వలు, సియంఆర్ డేటాలను తనిఖీ చేసి అనుమానిత అక్రమ నిల్వల శాంపిళ్లను సేకరించి లాబొరేటరీ పరీక్షలకు పంపామని తెలిపారు. మొత్తం 215 కోట్ల రూపాయల విలువైన 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసామని, ఇందులో 12,184 మెట్రిక్ టన్నుల బియ్యం లాబ్ పరీక్షలలో రిసైకిల్డ్ బియ్యంగా నిర్ధారణ అయిందని, మరో 11 వేల టన్నుల బియ్యం నిల్వలకు సంబంధించి పరీక్షా నివేదికలు రావలసి ఉందన్నారు. నిల్వల తనిఖీతో బాటు, ప్రజాపంపిణీ బియ్యం పౌష్టికతను పెంచేందుకు కలుపుతున్న కెర్నెల్స్ వల్ల రిసైక్లింగ్ బియ్యాన్ని పరీక్షలలో సులువుగా గుర్తించవచ్చునని ఆయన పేర్కొన్నారు. నిర్ధారణ జరిగిన అక్రమ బియ్యం నిల్వలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసామని హెచ్చరించారు. పాలిష్ చేసిన పిడిఎస్ బియ్యం విదేశాలకు ఎగుమతి యాంకరేజి పోర్టు ద్వారానే జరుగుతున్నట్లు గుర్తించామని ఈ అక్రమ కార్యకలాపాల నిరోధానికి పోర్టు, కస్టమ్స్, పోలీస్, పౌరసరఫరాల తదితర వంటి 8 శాఖల సమన్వయంతో ప్రత్యేక తనిఖీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పోర్టుకు చేరుకునే ప్రధాన రహదారులు, పోర్టు లోపల పిడిఎస్ రిసైక్లింగ్ బియ్యాన్ని గుర్తించేందుకు తగు శిక్షణ కల్పించిన అధికారులు, సిబ్బందితో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. రేషన్ కార్డుదారులందరూ బియ్యాన్ని తీసుకోవాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, కత్తిపూడి, తుని వంటి 13చోట్ల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసామని తెలియజేసారు. ఈ కౌంటర్ల ద్వారా కందిపప్పును కేజీ 160 రూపాయలకు, స్టీమ్డ్ రైస్ 49 రూపాయలకు, రా రైస్ 48 రూపాయలకు విక్రయిస్తున్నామన్నారు. అలాగే పెరుగుతున్న కూరగాయల ధరల నియంత్రణకు డిమాండు, సరఫరా అంశాలను నిత్యం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు గైకొంటున్నామని జేసీ తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎస్ఓ ఎంవీ ప్రసాద్, సివిల్ సప్లయ్స్ డీఎం ఎం బాల సరస్వతి, సమాచార శాఖ డిడి డి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥జి.రాంబాబు సెల్ 991228666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు,పొలాలు అమ్మడలచిన,కొనదలసిన వారు సంప్రదించండి
మీ జీవిత భద్రత కోసం లైఫ్/ హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60 GOLDEN JUBILEE
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యూమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై కీలక పరిణామం..

**ఢిల్లీ,జూలై 12 (వార్తాప్రభ) :** మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాత్రపై సీబీఐ సప్లిమెంటరీ ఛార్జిషీట్, డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లపై ఈ రోజు (శుక్రవారం) విచారణ చేపట్టింది. ఈ కేసులో కవిత పాత్ర, అందుకు సంబంధించిన సాక్ష్యాలతో కూడిన సప్లిమెంటరీ ఛార్జిషీట్‌ను దాఖలు చేసినట్టు సీబీఐ రౌస్ అవెన్యూ కోర్టుకు తెలిపింది. దానిని పరిగణన లోకి తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరింది. ఈ అంశంపై విచారణ చేపడతామని న్యాయమూర్తి కావేరి భవేజా తెలిపారు.


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


# సాంప్రదాయ వస్త్రాలకు మారుగా శ్రేయాస్ కాకినాడలో శ్రేయాస్ ఎక్స్ పో ప్రారంభం

- అందుబాటులో కంచి,బనారస్,బెల్గాం, ధర్మవరం చీరలు



**కాకినాడ, జూలై 12 (వార్తాప్రభ) :** ఆషాడం డిస్కౌంట్ ఆఫర్లను కాకినాడ మహిళా మణులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి తనయుడు వనమాడి మోహన వర్మ సూచించారు.కాకినాడ సూర్యకళా మందిరంలో ఏర్పాటు చేసిన శ్రేయాస్ ఎక్స్ పో శారీ ఎగ్జిబిషన్ ను శుక్రవారం వనమాడి మోహన వర్మ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడలో భారీ డిస్కౌంట్లతో ఇటువంటి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసిన సంప్రదాయ దుస్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు. శ్రేయాస్ ఎక్స్ పో అధినేత గంద్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 12 పట్టణాల్లో ఈ ఎక్స్ ఫోన్ నిర్వహిస్తున్నమన్నారు. రాజమండ్రి నుంచి ప్రారంభించి ఇప్పుడు కాకినాడలో మహిళా మహిళా మణుల కోసం ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. అతి తక్కువ ధరకే ఈ ప్రదర్శనలో దుస్తులు,చీరలను అందిస్తున్నట్లు గంట తెలిపారు. శ్రేయాస్ సంస్థ సరాస్ ఎక్స్ పో ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని తయారీదారు వద్దకే వెళ్లి నాణ్యమైన ఉత్పత్తులు కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు చెప్పారు. బనారస్, సూరత్, కంచి, బెల్గాం, ధర్మవరం వంటి చోట్లకు వెళ్లి కొనుగోలు చేసి మహిళా మణుల అభిరుచి నిమిత్తం ప్రదర్శనలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రంధి నారాయణరావు (బాబ్జి), నాళం ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు లెజెండ్ పురస్కార్ కి ఘన సన్మానం



**విస్సన్నపేట,జూలై 12 (వార్తాప్రభ) :** స్థానిక మండలానికి చెందిన మేడా కమలాకర్ ఓరుగల్లు లెజెండ్ పురస్కారం సాధించటంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో పాటు కుమార్ విద్యా సంస్థల అధినేత కుమార్ ఘన సన్మానం నిర్వహించారు. ఆగస్టు 4వ తేదీన వరంగల్ మూన్ లైట్ రిసార్ట్ నందు పురస్కారం అందుకొనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పి శాంతభూషణం జె కిరణ్ రావణబ్రహ్మ అరుణ్ సర్వేశ్వరరావు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా దర్బార్ కు వినూత్న స్పందన



**విస్సన్నపేట,జూలై 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కేఎంఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమం నకు జనం భారీగా పోటెత్తారు. ఆయనకు డ్వాక్రా ఆడపడుచులు సుగంధాది పరిమళాలు వెదజల్లే పుష్పాలతో ఆహ్వానం పలికారు. శాసన సభ్యునిగా అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన అనంతరం విశ్రాంతి లేకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నేనున్నానని భరోసా ఇస్తూ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. 2000 మంది ప్రజల హాజరు కావడంతో సత్తుపల్లి రోడ్డు కిక్కిరించి పోయిందని చెప్పాలి. గత ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు ప్రజా సమస్యల పరిష్కారానికి అర్హులైన వారందరికీ సంబంధిత పథకాలు అందిస్తామని కరపత్రాలు సోషల్ మీడియా, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితర మాధ్యమాలలో ప్రచారం చేసి గడపగడపకి జల్లెడ పట్టి అన్ని సమస్యలు పరిష్కరించామని అర్హులైన వారందరికీ కులమత రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందించడం జరిగింది అని చెప్పారు. కానీ ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత మూడు మాసాలు వ్యవధిలోనే వేలాదిమంది కాలనీ ఇల్లు వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఇంటి వద్దనే బెడ్ మీద ఉంటూ దీర్ఘకాలంగా పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారు గృహ రుణాలు తదితర అంశాలపై ఎక్కువగా దరఖాస్తులు చేయడం పట్ల గత ప్రభుత్వాములో లబ్ధిదారులకు కొందరికి ప్రభుత్వ పథకాలు అందని కారణంగా దరఖాస్తు చేసుకున్నట్లుగా సర్వత్రా అనుకుంటున్నారు గురువారం ఉదయం. 9 గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రారంభమవుతుందని టామ్ టామ్ ద్వారా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రచారం చేయటంతో ఏడు గంటలకే ప్రజలు క్యూ కట్టి తమ దరఖాస్తులు రిజిస్టర్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ కుమారి సచివాలయ ఉద్యోగులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి కాలువకు నీళ్లు వదిలిన కాగిత రావి



**పెడన,జూలై 12 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు లాకుల వద్ద బంటుమిల్లి కెనాల్ లాకులు ఓపెన్ చేసి కాలువలకు నీరు విడుదల చేశారు. పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ గుడివాడ టిడిపి నేత రావి వెంకటేశ్వరావు నీరు విడుదల చేసారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతాంగానికి సాగు నీటి కొరత లేకుండా చేయడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నాయకులు సెలపాటి వీరప్రసాద్ శీరం ప్రసాద్ కూనపరెడ్డి వీరబాబు కాగిత వాసు మురాల ఫణి పరసా చిన్నా పిన్నింటి రత్తయ్య కాగిత వాసు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

■ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**నిజాంపేట్ జూలై 12 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశం హాల్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్లలో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిసిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కమిషనర్ రామకృష్ణారావు, ఎమ్మార్వో ఫూల్ సింగ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి పనులను ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలి

– కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతి– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్




**కూకట్ పల్లి, జులై 12 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కొత్తగా చేపట్టబోయే పనులను ఇప్పటికే జరుగుతున్న పనులను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధి కోసం కేటాయించిన రూ. 10 కోట్ల నిధులను వివిధ పనుల కోసం కేటాయించినట్లు రమేష్ వివరించారు. మూసాపేట సర్కిల్ పరిధిలోని ఫతేనగర్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ అల్లాపూర్ డివిజన్ల లో నాలాల సమీపలో ఉన్న బస్తీల్లో వరద ముంపు ప్రమాదం పొంచి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నాలాల్లో పూడిక తీయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలం సందర్భంగా గుర్రపు డెక్క తొలగింపు, దోమల నిర్మూలనకై శానిటేషన్ పై దృష్టి సారించాలన్నారు. ఎర్రగడ్డ నుండి మోతి నగర్ వరకు రహదారిని విస్తరించాలని కెపిహెచ్బి కాలనీ 9వ పేస్ లో ఉన్న మున్సిపల్ స్థలంలో ఫంక్షన్ హాల్ ను నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మూసాపేట పరిధిలోని చెరువుల కబ్జాలను నిరోధించి ప్రభుత్వ స్థలాలకు రక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాము ప్రస్తావించిన సమస్యలన్నింటిపై కమిషనర్ సానుకూలంగా స్పందించడంపై రమేష్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము వేణు, శేరిసతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పారెడ్డి, లక్ష్మయ్య, రాఘవేంద్ర, సునీల్ యాదవ్, తూము సంతోష్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, మోయినుద్దీన్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మధు గౌడ్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "రైతు భరోసా"పై అభిప్రాయ సేకరణలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.




**హైదరాబాద్/ఎల్బీనగర్,జులై 12, (వార్తాప్రభ):**రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర క్యాబినెట్ రైతుభరోసా పై జరిపిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావులతో కలిసి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వనపర్తి నుండి హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో హెలికాప్టర్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు , ఎమ్మెల్యే కశిరెడి నారాయణ రెడ్డి , వ్యవసాయ శాఖ కమీషనర్ రఘునందన్ రావు లు ఉన్నారు.

# చిట్టి డబ్బుల వేధింపులకు గురై కనకరాజు అనే వ్యక్తి ఆత్మహత్య



**కూకట్ పల్లి, జులై 12 (వార్తాప్రభ):**కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ ప్రగతినగర్ లోని శ్రీ సాయి కృష్ణ క్లాసిక్ అపార్ట్మెంట్ లో కనకరాజు అనే వాచ్ మెన్ శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. కూకట్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అపార్ట్మెంట్ లోని ఉషారాణి దంపతుల తో చిట్టి డబ్బుల విషయంలో వేధింపులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకున్న కనకరాజు చిట్టి డబ్బులు తీసుకుని గత కొన్ని నెలలుగా కట్టకపోవడంతో వాచ్మెన్ కనకరాజును నిలదీసిన చిట్టి వ్యాపారి. మనస్థాపానికి గురై ఇంట్లోని కరెంట్ ఫ్యుజ్ బాక్స్ పట్టుకొని వాచ్ మెన్ కనకరాజు ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్ పల్లి పోలీసులు.

# కరీంనగర్ లో గాన కోకిల అవార్డు అందుకున్న వెంకటేశం

■ 40 మంది కళాకారులకు అవార్డులు

■ అంబేద్కర్ నగర్ కు చెందిన వెంకటేశం కు దక్కిన అవకాశం.



**జవహర్ నగర్,జులై,12:(వార్తా ప్రభ)** ఉత్తర తెలంగాణలోని కవులు, కళాకారులకు, ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఆధ్వర్యంలో ఉద్యమ గాన కోకిల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, జిల్లాలకు చెందిన 40 మంది కళాకారులకు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్, అవార్డులను అందజేసి గౌరవించారు. జానపద కళా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అంబేద్కర్ నగర్ కు చెందిన కానుగంటి వెంకటేశం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాంస్కృతిక శాఖలో పని చేస్తూ అనేక కళా ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర స్థాయిలో రెండు అవార్డులను అందుకున్నాడు. మూడవ అవార్డు శుక్రవారం కరీంనగర్ లో ఉత్తమ ఉద్యమ గాన కోకిల అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడాన్ని అందరు సామాజిక బాధ్యత గా స్వీకరించాలి

■ సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 12 (వార్తాప్రభ)** : వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ వి డి ఆర్ కాలనీలో శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...చెట్లను సంరక్షంచే బాధ్యత కూడా అధికారులు తీసుకోవాలని సూచించారు, చెట్లు నాటడం సమాజానికి, మొత్తం మానవాళికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని. చెట్లు మనకు ఆహారం, ఆక్సిజన్, మంచినీరు, ఇంధనం, నివాసం, మనం జీవించడానికి కావలసిన ప్రతిదాన్ని అందిస్తాయని తెలిపారు. స్థిరమైన జీవనానికి దోహదపడే మొదటి అడుగు పర్యావరణానికి ఏదైనా తిరిగి ఇవ్వడం అలవాటని. మీ మీ ఇంటి చుట్టూ ఎక్కువ చెట్లను నాటడం వల్ల గాలిని శుద్ధి చేయడం ద్వారా గాలి నాణ్యత మెరుగుపడుతుందని తెలియజేశారు. మరీ ముఖ్యంగా, చెట్లు గాలిలో ఆక్సిజన్ స్థాయిలను పెంచుతాయని, ప్రమాదకరమైన కాలుష్య కారకాలను తొలగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మున్సిపల్ అధికారులు, సీనియర్ నాయకురాలు అనిత, సమైక్య అధ్యక్షురాలు సత్యవాణి, మహిళా అధ్యక్షురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, డిసబుల్ నాయకులు అంజయ్య, నరేందర్ రెడ్డి, స్థానికులు భరత్,ప్రభాకర్, మహాలక్ష్మి తదితరులు ఉన్నారు.

# వైద్య చికిత్స పొందుతున్న నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

■ శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 12 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ జఫ్ఫార్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్– ఎల్ఓసి ద్వారా మంజూరైన 1,50,000 /– ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్– ఎల్ఓసి మంజూరి పత్రాని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతుల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్,జోగిపేట భాస్కర్,గుడ్ల ధనలక్ష్మి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యండి ని ఘనంగా సత్కరించిన ఉద్యోగులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 12 (వార్తాప్రభ):**)కొత్తగూడెం, స్త్రీ నిధి లో అసిస్టెంట్ మేనేజర్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హైదరాబాద్ లోని స్త్రీ నిధి క్రెడిట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ యండి, విద్యాసాగర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. అసిస్టెంట్ మేనేజర్లకు జీతాలు పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యండి,విద్యాసాగర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మహిళా శక్తి , స్త్రీ నిధి నుండి మహిళా సంఘాలకు అందిస్తున్న ప్రత్యేక రుణాలు పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మూడు సంపత్ కుమార్ , సురేష్ , కిషోర్ కుమార్ , సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# వారాంతపు సంత టెండరు రద్దు చేయాలి

■ సిండికేట్ గా మారిన కాంట్రాక్టర్ల వ్యవహారం పై విచారణ జరపాలి.. ■ సిండికేట్ గా మారి దందా ■ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వైనం ■ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 12 (వార్తాప్రభ):**)కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడే విధంగా నిర్వహించిన వారాంతపు సంత టెండరు ప్రక్రియను వెంటనే రద్దు చేసి తిరిగి కొత్తగా టెండర్ నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్న వారాంతపు సంత,దినసరి మార్కెట్ టెండర్ వేలం ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున దోపిడీకి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోకి,నియోజక వర్గంలో ఏ నాయకుడు గెలిస్తే ఆ నాయకుడి పంచకు చేరి ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని విమర్శించారు. కొత్తగూడెం పట్టణ నడి బొడ్డున ఉన్న రైతు మార్కెట్ స్థలాన్ని తప్పుడు ధ్రువ పత్రాలని సృష్టించి కాజేయాలని చూసిన వ్యక్తి ఇప్పుడు కూడా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు..గతంలో టెండర్ నిర్వహించగా రూ. 50,00,000 పైగా టెండర్ పలుకగా, ఈఏడాది 34,46,079 ధరను నిర్దేశించాగా కేవలం 8,61,000 రూపాయలకు మాత్రమే టెండర్ దాఖలు చేసి మున్సిపల్ ఆదాయానికి గండి పడేలా చేస్తున్నారని వివరించారు...ఈ విషయమై ఈనెల 9వ తేదిన జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటీవల నిర్వహించిన వారాంతపు సంత టెండరు ప్రక్రియను రద్దు చేసి మరల టెండర్ నిర్వహించాలని,సిండికేట్ గా మారిన ప్రజా ప్రతినిధుల భర్తలు,వారి కుటుంబ సభ్యుల వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,వంగా రవిశంకర్,కొండపాక మోహన్ రావు,సమీర్,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వార్తా ప్రభ హైదరాబాద్

# నాపై జరిగిన సంఘటనకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు

అమ్ ఆద్మీ పార్టీ కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్



**తొర్రూర్ జులై 12(వార్తా ప్రభ)**పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని నిన్న జరిగిన సంఘటనకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని అమ్ ఆద్మీ పార్టీ కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ విలేకరుల సమక్షంలో తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ తన పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ఆరోపణలు సరికాదని అన్నారు. కేవలం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డి నాకు తోబుట్టులని అలాంటి సహాయ సహకారాలు అందించే మంచి మనసు కల ప్రజా ప్రతినిధులు ఇంతవరకు లేరని అలాంటి వారిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని అన్నారు. ఇకపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న పాలకుర్తి నియోజకవర్గాన్ని చూసి ఓర్వలేక కొంతమంది చేసినటువంటి దుష్ప్రచారాలను ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని ఈ సందర్భంగా మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటో హమ్య నాయక్, సురేష్ నాయక్,రవి నాయక్,సాగర్ నాయక్, యాకోబు నాయక్, వీరన్న నాయక్, కృష్ణా నాయక్, మధు నాయక్, తండావాసులు కాంగ్రెస్ అభిమానులు, తల్లిదండ్రులు,గోరు బంజారా నాయకులు,ప్రజలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 12 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సంతోష్ నగర్ నూతనంగా సిసి రోడ్ల పనులు పూర్తి అయిన సందర్భంగా సంతోష్ నగర్ కమిటీ అధ్యక్షులు కిషన్ చారి ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సీసీ రోడ్ల ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే సంతోష్ నగర్ లో మిగతా సమస్యలు ఉన్న బస్తీలలో పాదయాత్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న రాజుల స్వామి నగర్, పాండు బస్తీలలో కూడా పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను త్వరలోనే పూర్తి చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తి కమిటీ సభ్యులు,నాయకులు, కుత్బుల్లాపూర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# " పేదల ఆరోగ్యం పాలిట సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్"

– ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్ 12,( వార్తప్రభ):**పేదల ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం రిలీఫ్ ఫండ్ పథకం తోడ్పాటును ఇస్తున్నదని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధి మమతా నగర్ కు చెందిన వంశీకృష్ణ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి వారి దీనస్థితిని వివరించారు. ఆయన సిఫార్సు మేరకు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన ఎల్ ఓ సిరూ. 2లక్షల చెక్కును బాధితుడు కుమారుడికి దిల్సుక్ నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**కామారెడ్డి, జూలై 12. ( వార్తప్రభ)** కామారెడ్డి జిల్లా లింగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలకు షీటీం గురించి, సైబర్ నేరాల గురించి మానవ అక్రమ రవాణాల గురించి అవగాహన కల్పించనైనది. సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1 9 3 0 గురించి భాదితులు పై నెంబర్ కి ఫిర్యాదులు చేసుకోవచ్చు అని తెలిపారు.

# ఎడిటోరియల్

## నారా బ్రాహ్మణికి తెలంగాణ పగ్గాలు ?!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు ఇటీవలి తెలంగాణ పర్యటనలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెస్తామని, పార్టీ బలోపేతం మీద దృష్టి సారిస్తామని చెప్పి తెలంగాణ తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్సాహం నింపారు. దీంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ పగ్గాలు ఎవరికి అప్పచెబుతారు ? అని అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. గతంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షులుగా ఉన్న ఎల్. రమణ బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాడు. మరో మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు పార్టీలోనే ఉన్నా స్తబ్దుగా ఉన్నాడు. ఇంకో మాజీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఇటీవల లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా పోటీ చేసి ఓటమి చవిచూశాడు. తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీడీపీ పోటీకి దూరంగా ఉండడంతో ఇక్కడి పార్టీ శ్రేణులు, అభిమానులు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పనిచేశారు. ఈ మేరకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి, తుమ్మల, జూపల్లి తదితరులు టీడీపీ కార్యాలయాలకు వెళ్లి మరీ వారి మద్దతును కోరారు. ఎన్నికల్లో గెలిచి మంత్రులు అయ్యాక కూడా పొంగులేటి, తుమ్మలలు ఖమ్మం టీడీపీ కార్యాలయానికి వెళ్లి కృతజ్ఞతలు తెలపడమే కాకుండా, ఇటీవల ఏపీలో టీడీపీ కూటమి ఘనవిజయాన్ని కూడా అక్కడికి వెళ్లి సెలబ్రేట్ చేసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో తెలంగాణలో టీడీపీ పూర్వవైభవం కోసం పార్టీ పగ్గాలు చంద్రబాబు కోడలు, ఆయన కుమారుడు నారా లోకేష్ సతీమణి, బాలక్రిష్ణ కూతురు నారా బ్రాహ్మణికి అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. చంద్రబాబు నాయుడును జగన్ ప్రభుత్వం అరెస్టు చేసి జైలుకు పంపిన ఉత్కంఠ పరిస్థితులలో నారా లోకేష్ ఢిల్లీకి వెళ్లి బాబు బెయిలు ప్రయత్నాలలో ఉండగా, అత్త నారా భువనేశ్వరికి వెన్నుదన్నుగా ఉండి ధైర్యం చెప్పడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల నిరసనలను విజయవంతంగా తెలిపిన విషయంలో బ్రాహ్మణి పాత్ర ఎంతో ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కుటుంబంలో అంతర్గతంగా జరిగిన చర్చలో లోకేష్, బాలక్రిష్ణలు బ్రాహ్మణికి పగ్గాలు అప్పగించేందుకు సూచనప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తుంది.

## అమ్మ జ్ఞాపకాల్లో ప్రతి నెలా అన్నసమారాధన చేస్తున్న కళ్ళే కుటుంబ సభ్యులు....

### కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు మునుముందు ఇంకా విస్తరిస్తాం..



**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే కుటుంబ సభ్యులు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 32నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి వాటర్ కూలింగ్ ఫ్రిజ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ఇంకా విస్తరిస్తాని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే కుటుంబ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పూరి హరీష్, ఎమ్. జశ్విన్, జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనని చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు పరుసు సత్య గోపాల్ విరాళం



**కనిగిరి జూలై 12 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జనని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పేదల ఆకలి తీర్చేందుకు నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పరసు సత్య గోపాల్ జన్మదినం సందర్భంగా అన్న క్యాంటీన్లో ఒకరోజు అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి శుక్రవారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ అన్నదాన కార్యక్రమంలో భాగస్తులైనందుకు పరసు సత్య గోపాల్ ను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టిన నాడే భారతదేశానికి నిజమైన స్వాతంత్రం అనే నినాదంతో తెలుగుదేశం ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ల నిర్వహణ జరిగిందని, ఆ స్ఫూర్తితో కనిగిరి పట్టణంలో జనని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తున్నామని డాక్టర్ ఉగ్ర తెలిపారు. ప్రకాశం జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కనిగిరి మాజీ వైస్ ఏఎంసీ చైర్మన్ ఐవి నారాయణ వారితో పాల్గొన్నారు.

## రోడ్డుపైన వర్షపు నీటి నిలువలను లేకుండా నిరంతరం పర్యవేక్షించండి

■ నిరంతరం త్రాగునీటి పరీక్షలు చేస్తూ ఉండండి- అధికారులకు ఆదేశాలు ■ నిర్ణీత సమయంలోనే త్రాగునీటిని పట్టుకోవాల్సిందిగా ప్రజలను విజ్ఞప్తి చేసిన ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్



**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తన పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం సర్కిల్ 2, సర్కిల్ 3 పరిధిలో ఉన్న జింఖానా గ్రౌండ్స్, గాంధీనగర్, బి ఆర్ టి ఎస్ రోడ్, శారదా కాలేజ్, గురునానక్ కాలనీ, బెంజ్ సర్కిల్ తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. రోడ్లపై ఉన్న వర్షపు నీటి నిలువలను చూసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం ఎయిర్ టేక్ మిషిన్స్ తో వాటిని శుభ్రపరచడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వర్షం పడిన వెంటనే అప్రమత్తంగా ఉండి వర్షపు నీటి నిలువలను రోడ్లమీద నుండి వెంటనే తొలగించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు సైడ్ డ్రైనలలో వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లిపోయేటట్టు చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ సిబ్బంది సంయుక్తంగా ఈ సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించుకుంటూ ఒకరితో ఒకరు సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. తన పర్యటనలో సీతారాంపురం సిగ్నల్ రోడ్డు, గురు నానక్ కాలనీ రోడ్డు లో పొంగుతున్న మురుగును చూసి వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతిరోజు త్రాగునీటి నమూనాలను సేకరించి ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ త్రాగునీటి సరఫరాలో సురక్షితమైన త్రాగునీటినే సరఫరా చేసేటట్టు చూసుకోవాలని అన్నారు. అంతేకాకుండా ప్రజలు కూడా కేవలం విజయవాడ నగరపాలక సంస్థ నీటి సరఫరా ను విడుదల చేస్తున్న నిర్ణిత సమయంలోనే పట్టుకోవాలని, కార్పొరేషన్ త్రాగునీటి సరఫరా చేయని సమయంలో మోటారు ద్వారా నీరుని పట్టుకుంటే బురద నీళ్లు, రంగు మారిన నీరు వస్తుంది కాబట్టి, కార్పొరేషన్ నిర్ణీత సమయంలోనే నీటి సరఫరా చేస్తుంది కాబట్టి కేవలం ఆ సమయంలోనే ప్రజలను త్రాగునీరు పట్టుకోవాల్సిందిగా ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ విజ్ఞప్తి చేశారు.

## తెదేపా పాలనలో పరుగులు తీస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

### టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు లింగంపల్లి మోహన రావు ఆధ్వర్యంలో సి ఎమ్ చిత్రపటానికి పాలాభిషేకం



**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి గా పదవీభాద్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు నెల తిరక్కుండానే తనదైన శైలిలో రాష్ట్రంలో గతంలో గాడితప్పిన పాలనను సక్రమ మార్గం లో పెట్టిన సందర్భంగా శుక్రవారం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు లింగంపల్లి మోహన్ రావు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్రావు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు పాదాలపై నడుస్తా ఉంది దీనికి ఎన్నో ఉదాహరణలు ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు చెప్పిన నాలుగు వేల పెన్షన్ మొదటి సంతకం చేసి 4000 పెన్షన్ ఏప్రిల్ నెలతో కలిపి 7000 ఇవ్వడం జరిగింది. అలాగే నిరుద్యోగులందరికీ మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు ప్రకటించడం అలాగే ఉచిత ఇసుక విధానం అమలుపర్చడం ద్వారా కార్మిక వర్గానికి మరియు ప్రజలందరికీ పని మరియు జీవన ఉపాధి కల్పించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల అనేక రంగాలకు సంబంధించిన కార్మికులు ఉపాధి అవకాశాలు బాగా మెరుగుపడ్డాయి బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్న నిత్యవసర సరుకులు బియ్యం కందిపప్పు తక్కువ ధరకు అందించడం జరిగింది. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్లో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి పెట్టుబడులు పెట్టే వారికి కావాల్సిన రాయితీలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు ఎక్కడ ఆగిందో అక్కడ నుంచి వేగంగా పనులు పరుగులు పెట్టడానికి నిధులు కోసం ఎన్ డి ఏ ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా పూర్తి అయ్యేటట్లు పనులు పర్యవేక్షిస్తున్నారని ఎన్డీయే కూటమి తెదేపా పాలనలో పరుగులు తీస్తున్నా అభివృద్ధి పనులు చిట్టా వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కె రాంబాబు, దేవత్ రమేష్, డివిజన్ ఉపాధ్యక్షులు ఏడుకొండలు, భక్తుల వెంకటేశ్వర్లు ,పూజల శ్రీను, ఎల్ సీతారామయ్య, ఎన్ వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలను పరిష్కరించండి

■ సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ ని కలిసి పలు సమస్యలను వివరించిన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు



**గుంటూరు, జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రైల్వే సమస్యలు పరిష్కారం కోరుతూ ఈరోజు హైదరాబాదులోని రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను టిడిపి పార్లమెంటరీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విన్నవించారు. పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని జిఎంకు ఎంపీ అందజేశారు. పల్నాడు ప్రజలకు మేలు కలిగేలా.. ప్రస్తుతం సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు ఉన్న వందేభారత్ ఎక్స్ప్రెస్ కు పిడుగురాళ్ల స్టేషన్లో స్టాపేజ్ ఇవ్వాలని కోరారు. అలాగే విజయవాడ నుండి బెంగుళూరు వరకు.. నరసరావుపేట, వినుకొండలో స్టాప్‌లతో కొత్త వందేభారత్ రైలుని ప్రారంభించాలని కోరారు. పెదకూరపాడు స్టేషన్ లో పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపేజ్‌ని ఇవ్వాలని, సత్తెనపల్లి స్టేషన్‌లో ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ కు స్టాపేజీ ఇవ్వాలని, విశాఖపట్నం నుండి గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేసారు. పేరుచెర్ల నుండి గన్నవరం లేదా పెదవుటపల్లికి కొత్త ఎమ్ఎమ్ టిఎస్ రైలు సేవలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ విజయవంతంగా 25 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకుందని, ప్రస్తుతం ఉన్న బోగీలను వందే భారత్ రైళ్ల ప్రమాణాలతో కొత్త బోగీలకు మార్చాలని కోరారు. కొత్త జిల్లా పల్నాడులో ఆర్ ఓబీలు, ఆర్యుబిలు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, కొత్తవి మంజూరు చేయాలని కోరారు. పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, వినుకొండ, మాచర్ల, నడికుడి రైల్వే స్టేషన్లను ప్రతిష్టాత్మకమైన అమృత్ భారత్ స్టేషన్ పథకం ఆధునికీకరణ చేపట్టాలని కోరారు. రైల్వే లైన్ పనులని పూర్తి చెయాలనీ కోరారు.

## శభాష్ స్టూడెంట్స్ అన్న వికాస్ అధినేత



**విస్సన్నపేట జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక వికాస్ పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మోగించినందుకు వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి విద్యార్థినీ విద్యార్థులను మరియు అధ్యాపక బృందాన్ని అభినందించారు. మోటమర్రి మహాలక్ష్మి 97.4% సాధించి కళాశాల ప్రథమంగా నిలిచారని యడ్ల అభిరామ్ 96.1% మార్కులతో ద్వితీయ స్థానం మాటూరి అమ్మాయి అబ్బాయి కాదు మౌల్య 94.2 శాతం మార్కులతో తృతీయ స్థానం సాధించడమే గాక వీరితోపాటు వందకి వంద మార్కులు 100 మందికి బేసిక్ కంప్యూటర్ ఇంజనీరింగ్ మరియు కెమిస్ట్రీ సబ్జెక్టు నందు మరియు మ్యాథమెటిక్స్ నందు ఒకరు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కే రమేష్ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## “14న ఎస్ .హెచ్. ఓ లో ఉచిత రెటినోపతి పరీక్షా శిబిరం”

**గుంటూరు టౌన్ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్న స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరంలలో భాగంగా ఈనెల 14వ తేదీ ఆదివారం “రెటినో పతి ఉచిత పరీక్ష శిబిరం- శాస్త్రీయ అవగాహన సభ “నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఆదివారం ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు2/1 బ్రాడీపేట లోని ఎస్. హెచ్. ఓ .భవనంలో నిర్వహించే ఈ రెటినో పతి పరీక్షా శిబిరం - శాస్త్రీయ అవగాహన సభలో డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ నేత్ర వైద్య, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రాచపల్లి కల్పనా రెడ్డి ప్రసంగించి, వైద్య సలహాలు అందజేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు. ఇంకా వివరాలు కోసం డాక్టర్ టి సేవకుమార్ ఎస్ .హెచ్ .ఓ . హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్,గుంటూరు వారిని సంప్రదించాలన్నారు.

## నగరంలో దోపిడి దొంగలు హల్చల్!!!

■ తాళం వేసి ఉన్న ఇళ్లే తమ టార్గెట్!!!

■ భయాందోళనలో ప్రజలు!!!



**: మచిలీపట్నం జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హౌసింగ్ బోర్డ్ కాలనీ లో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దోపిడీ చేస్తున్నారు. మచిలీపట్నం శుక్రవారం నగరంలో వరుస దొంగతనాలతో ప్రజలు అడలెత్తిపోతున్నారు. తమ ఇండ్లను విడిచి వేరే ఊర్లకు వెళ్లాలంటే తమ ఇళ్లను దొంగలు దోచుకుంటారు అని భయాందోళన చెందుతున్నారు. స్థానిక ఒకటవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఓ ఇంటిలో దొంగలు పడ్డారు. ఇంటిలో ఎవరూ లేకపోవడంతో రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో గడ్డ పలుకుతో తలుపులు బద్దలు కొట్టి ఇంటిలో వెండి వస్తువులు (సుమారు కేజీ వరకు)కొంత నగదు దోపిడీ చేశారు. దొంగతనం జరిగిన ఇంటిలో వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన మల్లికార్జున రావు అద్దెకు నివాసం ఉంటున్నారు. ఇంటిలో ఉన్న బీరువాలు పగలగొట్టి బట్టలు చిందరవందరగా పడేసి దొంగలు దోపిడీ చేశారు. రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు నిన్న రాత్రి కంటి శస్త్ర చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో ఉదయం రెక్కి నిర్వహించిన దొంగలు రాత్రి ఇంటికి కన్నం వేసి ఉంటారని భావిస్తున్నారు. ఉపాధ్యాయుని ఇల్లు దోచుకున్న అనంతరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో మరొక రెండు ఇండ్లలో దొంగతనం కు దొంగలు ప్రయత్నం చేసి సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయిని ఇల్లు గేట్ తాళం వేసి ఉన్న తలుపులు బద్దలు కొట్టి ఉండటంతో అనుమానం వచ్చిన స్థానికులు ఆయనకి ఫోన్ చేసి జరిగినది తెలుపగా దొంగలు తన ఇంటిని దోచుకున్నారని నిర్ధారించుకున్నారు. వెంటనే తన కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి చిలకలపూడి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో గడిచిన వారం రోజుల్లోనే రెండు ఇళ్లలో దొంగతనాలు నాలుగు ఇండ్ల లో దొంగతనం ప్రయత్నాలు చేసి ప్రజలను హడలెత్తిస్తున్నారు. చిలకలపూడి పోలీసు లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన 4 గురు గురుకుల విద్యార్థులు:

### మండలంలో 6 ట్రిపుల్ ఐటి సీట్లు

**రెడ్డిగూడెం జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ట్రిపుల్ ఐటి కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, రంగాపురం విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తబిత తెలిపారు. ఎస్ సిరి - నూజివీడు, పి ప్రణీవ్ - శ్రీకాకుళం, ఎస్ స్నూపి - ఒంగోలు, సిహెచ్ వర్షిణి - ఒంగోలు సీట్లు సాధించి తమ పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు, సిబ్బంది అభినందించారు. అలాగే నాగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన




విద్యార్థిని పేటేటి లావణ్య - ఒంగోలు, ఆదర్శ పాఠశాలకు చెందిన చిమట దయామణి - ఒంగోలు లో సీటు పొందారు. ఈ సీట్లు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి రావడం ఎంతో ఆనందంగా ఉందని మండల విద్యాశాఖాధికారి రమేశ్ అన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ బంగారు పథకం నకు రూ లక్ష విరాళము అందజేత



**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం పాండురంగ నగర్, హిందూపూర్ కు చెందిన బుక్కపట్నం నవీన్ నిశ్చల్ రూ. 1,00,000/-ల ను శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం ఆలయ అధికారులను కలిసి అందజేశారు. ఆలయ అధికారులు వీరికి కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

# అందరికీ ఆరోగ్యం మన గ్రామ పంచాయతీ లక్ష్యం

## –ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి



**విస్సన్నపేట, జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేజర్ గ్రామపంచాయతీ అయిన మండల కేంద్రంలో అంటు రోగాలు ప్రబలకుండ డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు రహదారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆదేశాలతో వార్డు నెంబర్ల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో స్థానిక గ్రామపంచాయతీని ఉరుకులు పెట్టే దిశలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన ముందుకు వెళుతున్నట్లు ఉప సర్పంచ్ చెప్పారు. పనులను ఈవో హరికృష్ణ పర్యవేక్షించారు.

# దళిత మహిళను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి- కెవిపియస్

**గోనెగండ్ల.జూలై 12.(వార్తాప్రభ ప్రతినిధి ) :** నాగనాథనహళ్లి గ్రామంలో



దళిత మహిళైన బసివిని గుండమ్మను పొలం విషయంలో అగ్ర కులస్తులు ట్రాక్టర్ తో తొక్కించి అతి కిరాతకంగా చంపడం దారుణమని కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలం విషయంలో ఈ విధంగా హత్య చేయడం చాలా బాధాకరమని, దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పురుషోత్తం రెడ్డిని దారుణంగా చితకబాది అక్కడే వదిలేసుకోవడం దారుణమని అన్నారు. దళిత మహిళా బస్విని గుండమ్మను హత్య చేసిన రాఘవేంద్ర రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుబ్బారెడ్డి మరియు అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసి,వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నిమ్రా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు




**ఇబ్రహీంపట్నం జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జూపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ ప్రజలకు పరీక్ష నిర్వహించారు. వృద్ధులకు బీపి,షుగర్ తో పాటుగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. నిమ్రా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో నిమ్రా ఫార్మసీ మరియు ఫామ్ డి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులకు సేవా దృక్పథంతో పాటుగా సమాజం కొరకు తమ వంతు బాధ్యత నిర్వహించాలన్న ఉద్దేశంమే ఉచిత మెడికల్ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కళాశాల అధ్యాపకులు కోలా ఈశ్వరి, గోపి ప్రియాంక, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం నుండి బెజవాడ కనకదుర్గమ్మ కి సారె సమర్పణ



**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం ఆషాడ మాసం సందర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించు కార్యక్రమంలో భాగంగా స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం, కాణిపాకం నుండి పూతలపట్టు శాసనసభ్యులు కె మురళీ మోహన్ , ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ వెంకటేషు , మాజీ చైర్మన్ మణి నాయుడు , ఏ ఈ వో కె విద్యా సాగర్ , మరియు సిబ్బంది అమ్మవారికి ఆషాడ సారె సమర్పించుటకు విజయవాడ వచ్చారు. వీరికి దుర్గ గుడి కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు. అనంతరం కాణిపాకం దేవస్థానం వారు శ్రీ దుర్గమల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కార్యనిర్వాహనాధికారి కి కాణిపాకం దేవస్థానం శేషవస్త్రం, ప్రసాదములు మరియు చిత్రపటము అందజేశారు. అలాగే మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మూర్తి వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించగా కాణిపాకం వారు సారె సమర్పించారు. అనంతరం దుర్గ గుడి అర్చకులు వీరందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహనాధికారులు, కాణిపాకం దేవస్థానం ప్రధానార్చకులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులలో అవగాహన.- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ!!!



**మచిలీపట్నం జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బాల్యం నుండి విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లాలో పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ విధానం అమలు గురించి శుక్రవారం ఉయ్యూరు విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన కార్యశాలలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్థానిక క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 100 పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు, ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు గురువారం మచిలీపట్నంలో, ఈరోజు ఉయ్యూరులో కార్యశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ ఆధారిత కృష్ణ జిల్లాలో రైతులు తాము పండిస్తున్న పంటలకు సరైన ఆదాయం పొందలేక, రసాయనిక ఎరువులు వాడకం అధికమై భూసారం తగ్గడం వలన దిగుబడులు సరిగా పొందలేక రైతులు నష్టపోతున్నారని, తద్వారా నాణ్యమైన ఆరోగ్యకరమైన ఆహారం లభించక వ్యాధుల బారిన పడాల్సిన పరిస్థితులలో రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గించి జీవ ఎరువులు వాడకం వలన భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ విధానాలపై విద్యార్థులకు చిన్నతనం నుంచి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే ప్రకృతి వ్యవసాయంపై చిన్నతనం నుండి పిల్లలకు తెలియజేయాలనే సత్సంకల్పంతో పాఠశాల స్థాయి నుండి పెరటి తోటల పెంపక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పిల్లలకు తెలియజేయడం ద్వారా వారు హోస్వగ్రామాలకు వెళ్లినప్పుడు వారి ద్వారా గ్రామాల్లో నెమ్మదిగా మార్పు రావడం జరుగుతుందన్నారు. తొలి దశలో రైతు సాధికార సంస్థల పరిధిలో ఉన్న పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చిన్నతనం నుండి పిల్లలకు విత్తన శుద్ధి, హోఘన, ద్రవ, బీజామృతాలు అంటే ఏమిటి వాటి వలన మొక్కలు ఎంత బాగా పెరుగుతాయనే విషయం పైన వారికి అవగాహన కలిగించాలన్నారు. కాళీ పిరియడ్లలో విద్యార్థులకు ఈ కార్యక్రమం పైన సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని భారంగా భావించక, హోఇదొక మంచి అవకాశంగా, బాధ్యతగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. జిల్లాలో మోపిదేవి జడ్పీ పాఠశాలలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరటి తోటల పెంపకం చేపట్టి సక్సెస్ అయ్యారని, ప్రధానోపాధ్యాయురాలు తమ అనుభవాలు కార్యశాలలో వివరించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏడి పార్థసారథి ప్రకృతి వ్యవసాయంపై జరిగిన కార్యశాలలో అవగాహన కల్పించారు.

# ఇంద్రకీలాద్రిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కార్యనిర్వనాధికారి కే వి రామారావు



**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి )**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో కె ఎస్ రామరావు పలు ప్రదేశములు తిరుగుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, తధనుగుణముగా తక్షణ చర్యలు తీసుకుంటూ సిబ్బందికి సూచనలిచ్చారు. ఇందులో భాగముగా శానిటేషన్, నీటి సదుపాయాలు, 6వ అంతస్తు నందు సారె సమర్పించుటకు విచ్చేయు భక్తుల సౌకర్యాలు, చీరల కౌంటరు, అన్నప్రసాదం స్వీకరించు ప్రదేశం, కొండ క్రింద జరుగుచున్న పనులు మరియు తదితరములు పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలూ, సూచనలు తెలుసుకుంటూ అందరికీ తక్షణ చర్యలతో ఎవరికీ ఎటువంటి లేకుండా పలు సౌకర్యములు కల్పించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతిరోజూ ఉదయం.11.45 గంటల నుండి మధ్యాహ్నం.12.15 గంటల వరకు అమ్మవారి మహా నైవేద్యం నిమిత్తం దర్శనం ఆపడం అందరికీ విదితమే. దేవస్థానం నందు జరుగుచున్న అభివృద్ధి పనులు మరియు పెరుగుచున్న భక్తుల రద్దీ దృష్ట్యా సదరు సమయములో భక్తుల రద్దీ అధిక సంఖ్యలో ఉంటున్నందున భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గాను, ప్రోటోకాల్ దర్శనములకు వచ్చు వారు, అన్ని డిపార్ట్మెంట్ ల వారు, వృద్దులు మరియు వికలాంగులు ఉదయం 11.30 గం.ల నుండి మధ్యాహ్నం 1.30 గం.ల లోపు సమయంలో కాకుండా ఇతర సమయంలో దర్శనమునకు విచ్చేసి దేవస్థానం వారికి సహకరించవలసినదిగా కోరడమైనది. మరియు శుక్ర, శని, ఆదివారములు మరియు ఇతర ప్రత్యేక రోజులలో అధిక రద్దీ దృష్ట్యా ఘాట్ రోడ్ ద్వారా కొండ పైకి వాహనములు నిలుపుదల చేసి పున్నమి ఘాట్, సీతమ్మవారి పాదాలు వద్ద పార్కింగ్ చేసుకొని దేవస్థానం బస్సులలో కొండ పైకి చేరుకొనవలసినదిగా కోరారు.

# నీరు చెట్టు,నరేగా పెండింగ్ బిల్లులపై సమీక్ష నిర్వహించిన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్



**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గత వై.సి.పి ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న నీరు చెట్టు, ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులపై నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు,ఉపాధి హామీ నరేగా ఫిర్యాదుల విభాగం బాధ్యులు,రాష్ట్ర బీసీ సెల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి లతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ శుక్రవారం సమీక్ష ను నిర్వహించారు. అనంతరం బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ... అన్ని రకాల అనుమతులతో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2015 నుంచి 2019 వరకు నీరు చెట్టులో నీటి సంఘాల ప్రతినిధులు,రైతులు రూ.1,700 కోట్ల తో 28 వేల పనులు చేయటం జరిగిందని రూ.1,395 కోట్లకు సి ఎఫ్ ఎం ఎస్ లో టోకెన్ పడిన తర్వాత గత వైసిపి ప్రభుత్వం వేధించగా అప్పటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో పనులు చేసిన రైతులు అప్పటి ప్రభుత్వంపై 9,331 రిట్ పిటిషన్లు వేసినను నగదు చెల్లించకపోవడంతో 6,625 మంది రైతులు నీటి సంఘాల ప్రతినిధులు హైకోర్టులో ధిక్కార పిటిషన్లను వేయగా ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.968 కోట్లు రైతుల ఖాతాలలో జమ అయ్యాయి అని ఇంకా కోర్టుదిక్కర పిటిషన్లకు సంబంధించి రూ.427 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది అని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే పెండింగ్ బిల్లులను చెల్లించటానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా రైతులు హై కోర్టు లో రిట్ పిటిషన్లను వేసిన తరువాత గత వైసిపి ప్రభుత్వం రూ.2,000 కోట్లను విధి లేని పరిస్థితులలో రైతులకు చెల్లించిందని అని ఇంకా ఉమ్మడి 13 జిల్లాలలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్ రికవరీ కి సంబంధించి 11,650 పనులకు రూ.178 కోట్లు, ఇంకా 21.02 శాతానికి రికవరీ కి సంబంధించి నగదు రూ.328 కోట్లు ,6.33 శాతానికి సంబంధించి రూ.22 కోట్లు,మొత్తం రూ.528 కోట్లు చెల్లించాల్సి ఉంది అన్నారు. దీనికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులు రైతులకు చెల్లించటానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఉపాధి హామీ పథకం ఫిర్యాదుల విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి పీరయ్య, నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు కవులూరి రాజా చంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానంలో విస్తృత అవకాశాలు

■ నాగాలాండ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య దీపక్ సిన్హా




**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యావిధానంలో విద్యార్థి విస్తృతమైన అవకాశాలను పొందవచ్చని నాగాలాండ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య దీపక్‌సిన్హా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నూతన విద్యా విధానంలో క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన ఆచార్య దీపక్‌సిన్హా మాట్లాడుతూ కొత్తగా ప్రవేశ పెట్టిన విద్యావిధానం ద్వారా పలు నూతన అంశాలను ముందుకు తీసుకురావటం జరిగిందన్నారు. విజ్ఞానంతో పాటుగా ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో నూతన విద్యావిధానం కొనసాగుతుందన్నారు. అందులో క్రెడిట్ సిస్టమ్ ద్వారా విద్యార్థులు మరింత సాధన చేసేందుకు మెరుగుపరిచే అనేక అంశాలను ఆయన వివరించారు. పెన్‌స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆచార్యులు ఆచార్య అరుణ్ కే శర్మ ఔషధ పరిశ్రమలో నూతన సవాళ్లు, అవకాశాలను గురించి ప్రసంగించారు. రసాయనశాస్త్ర విద్యార్థులు తమతమ రంగాల్లో నూతనంగా వస్తున్న పరిశోధనలు, ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. వాటిపై పట్టు సాధించాలన్నారు. ఔషధ రంగంలో అనేక అవకాశాలు యువత కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. కొత్తగా వచ్చిన ఆవిష్కరణలపై విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదికి మాత్రమే పరిమితం కాకుండా మీ రంగాల్లో వస్తున్న మార్పులు, ఆవిష్కణలను తెలుసుకోవాలన్నారు. ఆ దిశగా ఈ విధమైన కార్యక్రమాలు అండగా ఉంటాయన్నారు. కార్యక్రమాన్ని విభాగాధిపతి డాక్టర్ జీ కృష్ణవేణి నిర్వహించారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణ

**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారంశ్రీ అమ్మవారి దర్శనార్థం



ఆలయమునకు కుటుంబసభ్యులతో కలిసి విచ్చేసిన మధ్యప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి. వెంకటరమణ వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటంను ఆలయ ఈవో గారు అందజేయడం జరిగినది.

# 30 శాతం రాయితీ తో వినియోగదారులకు అందుబాటులో ఆప్కో వస్త్రాలు.

■ ఆప్కో డియంవో బి. శివప్రసాద్ వెల్లడి

**విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆప్కో వస్త్రాలను



వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆప్కో వస్త్రాల అమ్మకాల పై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆప్కో డియంవో బి.శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల, కాటన్ చీరలు, ఉప్పాడ వెంకటగిరి, మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవల్స్, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆప్కో షో రూమ్ ద్వారా అన్ని రకాల వస్త్రాల అమ్మకాలపై 30 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం, సెలబ్రేషన్స్%–%పోలీ క్లినిక్ రోడ్, అమరావతి – ఏలూరు రోడ్, బాపు మ్యూజియం, ఎయిర్‌పోర్ట్, ఏపి సెక్రటేరియట్ షోరూమ్‌లలో గల ఆప్కో మెగా షో రూమ్‌లో 30 శాతం రాయితీ పై అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మిత్రా, పేటెమ్ వంటి అన్‌లైన్ స్టోర్స్ నుండి కూడా ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేయవచ్చునని ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని ఆప్కో డియంవో బి. శివప్రసాద్ ఆ ప్రకటనలో కోరారు.

# రెండు కార్లు ఢీ – పలువురికి గాయాలు



**పొదలకూరు జులై 11 (వార్తాప్రభ)** ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన పొదలకూరు – నెల్లూరు ప్రధాన రహదారిలో బాబా లేఅవుట్, వాటర్ ప్లాంట్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. కడప జిల్లా రాజంపేట నుండి నెల్లూరుకు వెళుతున్న లంకేశ్వర్ , శ్రీనివాసులు ప్రసాద్ అనే ముగ్గురు ఇతియస్ కారును నెల్లూరు నుండి పొదలకూరుకు వస్తున్న స్విఫ్ట్ కారు వేగంగా ఢీకొట్టి బోల్తా పడింది. సైదాపురం మండలం కలిచేడుకు చెందిన సుధాకర్ అనే ఫాస్టర్ తో పాటు 11 రోజుల పాప మరో ఇద్దరు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు. అయితే రెండు కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళల వేధింపుల నివారణపై కమిటీలు ఏర్పాటు

**కాకినాడ, జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పనిచేసే ప్రదేశంలో వేధింపులకు పాల్పడకుండా నివారణకు కమిటీలను నియమిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి తిప్పే నాయక్ తెలిపారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలంతా సంఘటితంగా ఉండి వేధింపులను ఎదుర్కోవాలని ఆయన సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వివేకానంద హాలులో పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు నివారణల నిమిత్తం అవగాహన సదస్సును స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కే ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ తిప్పే నాయక్ మాట్లాడుతూ మహిళలు పనిచేసే చోట పదిమంది సంఘటిత మవ్వాలని వారు కోసం ఒక ఫిర్యాదు బాక్సు అక్కడ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' కాంపైన్ ను ప్రారంభించిన ఐటిసి మంగళ్ దీప్




రాజమండ్రి: జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐ టి సి మంగళ్దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' (మనస్ఫూర్తిగా భగవంతునితో మాట్లాడండి) ను అనగా 'భగవంతుడ్ని మీకు సన్నిహితమైన వ్యక్తిగా చేయండి' అని అర్థం ఇచ్చే తమ కాంపైన్ ను ప్రకటించింది. ఈ విలక్షణమైన కాంపైన్ భగవంతునితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం చేస్తుందని కాంపైన్ విడుదల గురించి ఐటీసీ మ్యాచెస్ అండ్ అగరబత్తి బిజినెస్ (ఎంఎబీ) ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు. . ఇది మనస్ఫూర్తి సంభాషణలు చేసే ఇద్దరు సన్నిహిత వ్యక్తుల మధ్య ఉన్న సంబంధంలాగా మనుష్యులు భగవంతునికి మధ్య సంబంధాన్ని ఉదాహరిస్తుందన్నారు. ఈ కాంపైన్ తో, బ్రాండ్ కొత్త స్థానం అనుసరిస్తుందని, దీనిలో విభిన్నమైన జీవితాలు, సంస్కారాలు, నమ్మకాలు, ఆధ్యాత్మికత, భక్తిని వ్యక్తీకరించే మార్గాలు ఉంటాయన్నారు. ఈ కాంపైన్ ను లక్ష్యభరితమైన ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్ ను ఐ టి సి మంగళ్దీప్ విడుదల చేసిందన్నారు.ఈ కాంపైన్ గురించి ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి మాట్లాడుతూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 10 జులైన నుండి ప్రసారమయ్యే ఫ్లాగ్ షిప్ టీవీసీ (యాడ్) విడుదల చేసిందన్నారు. ఈ కొత్త స్థానం గురించి ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ కార్యకలాపాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

## జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అడుగులు

■ సవాళ్లను అధిగమించి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి ■ మీడియా సూచనలు, సలహాలతో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు ■ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)భౌగోళిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విశిష్టతలకు నిలయమైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం తనకు లభించిన అదృష్టమని.. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్తో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పరిచయ కార్యక్రమం జరిగింది. మీడియా ప్రతినిధులను పరిచయం చేసుకున్న అనంతరం కలెక్టర్ సృజన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర చాలా కీలకమైందని.. మీడియా సూచనలు, సలహాలతో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా సమష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు చేసే కృషిలో మీడియా సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు టీచింగ్ ప్రణాళికకు అనుగుణంగా బోధన జరిగేలా... మంచి బోధనా ఫలితాలు వచ్చేలా చేసి సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వసతి గృహ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు కెరీర్ పరంగా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లేలా కౌన్సెలింగ్ అందించడం, స్ఫూర్తిని నింపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా యువతలో నైపుణ్యాలు పెంపొదించడం ద్వారా సుస్థిర ఉపాధి అవకాశాలను పొందొచ్చని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ అంతరంపై సమగ్ర సర్వే నిర్వహించి.. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలు అందించడంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. బాయిలర్స్, రసాయనాలు వంటివి ఉన్న పరిశ్రమల్లో ప్రమాదాలు జరక్కుండా తీసుకున్న భద్రతా చర్యలపై ప్రత్యేక కమిటీలతో తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎ.కొండూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల కట్టడి, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, ప్రైవేటు నీటి ప్లాంట్లు, కాలువల్లో వ్యర్థాలు తదితరాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సృజన సమాధానాలిచ్చారు. సమావేశంలో డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, అడిషనల్ పీఆర్వో కె.రవి, ఆడియో విజువల్ సూపర్వైజర్ వీవీ ప్రసాద్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ కి ఆషాడ సారె సమర్పించిన పలు భక్త బృందాలు



విజయవాడ పశ్చిమ జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారంఆషాడ మాసం సంధర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించే భాగముగా ఉదయం నుండి సా. 6గంటల వరకు కాణిపాకం దేవస్థానం వారు, పూతలపట్టు శాసనసభ్యులు మురళీ మోహన్, చిన్ననందిగామ నుండి ఎమ్ కమల కుమారి బృందం – 85 మంది, మంగళగిరి నుండి ఆర్యవైశ్య మహిళా మండలి బృందం –50 మంది, అంబాపురం నుండి శ్రీ కనకదుర్గ సేవా మండలి బృందం –55 మంది, పామర్రు నుండి డి నాగమణి బృందం – 30 మంది, బనగాన పల్లి నుండి జి దుర్గా భవాని బృందం –75 మంది, గుంటూరు నుండి శ్రీ గణేష్ మహిళా సంఘం బృందం –30మంది, విజయవాడ నుండి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుండి –30 మంది, భవానిపురం నుండి సాయి భారద్వాజ సేవా సమితి బృందం – 40 మంది, విజయవాడ నుండి సీహెచ్ విజయలక్ష్మి బృందం –35 మంది, పి ఆనంద్ బృందం –50 మంది, టి శ్రీనివాసరావు బృందం –30 మంది, యు లాస్య బృందం –50 మంది, కృష్ణలంక నుండి బి వెంకటరావు బృందం –70 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 30 పైగా బృందముల వారు కలిపి మొత్తం 1000 మంది పైగా బృంద సభ్యులతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించుటకు విచ్చేయగా వారికి ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు మరియు అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయడం జరిగినది.అనంతరం మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహింపజేసి, అందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది.

## రైతుల పక్షపాతి కుటమి ప్రభుత్వం

■ గత వైసీపీ పాలనలో సాగునీటి వ్యవస్థలను అధోగతి పాలు చేశారు ■ ఈ మండలంలోనే పల్లంపల్లి ఎత్తిపోతల అతి పెద్ద పథకం ■ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను ■ పల్లంపల్లి ఎత్తిపోతల పథకం నుండి నీటిని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వీరులపాడు,జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)గత వైసీపీ ప్రభుత్వం అన్ని పనుల్లాగే ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేసిందని, కనీసం నిర్వహణ పనులూ చేపట్టలేదని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో పల్లంపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత





వైసిపి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయి అని ఆరోపించారు. వాటిని సరిదిద్దడానికే ఆరు నెలలు సమయం పడుతుందని, సమస్యలను ప్రాధాన్యతా క్రమం లో పరిష్కరిస్తాం స్పష్టం చేశారు. రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని, గత అరాచక పాలనలో సాగు నీటి వ్యవస్థలను అధోగతి పాలు చేశారు అని మండిపడ్డారు. ఈ మండలం లోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం పల్లంపల్లి ఎత్తిపోతల పథకం అని, రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్తాను అని రైతులకు చెప్పారు. గత ఎన్నికలలో మండలం నుంచి, గ్రామం నుంచి తనకు మంచి మెజార్టీ అందించారు అని, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనని, ఎన్ని పనులు చేసినా రుణం తీర్చుకోలేనని స్పష్టం చేశారు.

## నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఫిర్యాదు



అనుమసముద్రంపేట జులై 12 (వార్తాప్రభ) మండలంలోని గుడిపాడు సచివాలయ పరిధిలో ఉన్న ఎం ఎల్ హెచ్ పి ఏఎన్ఎం లు గ్రామంలో అందుబాటులో లేకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని స్థానిక పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ మంజులమ్మకు గ్రామానికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షులు దేవరాల హాజరత్తయ్య శుక్రవారం ఫిర్యాదు చేశారు. గురువారం రాత్రి ఓ వ్యక్తికి ఆరోగ్యం సరిగా లేనందున ఎంఎల్ హెచ్ పి కి ఏఎన్ఎం లకు ఫోన్ చేయగా అందుబాటులో లేమని 108కు సమాచారం అందించాలని నిర్లక్ష్య ధోరణిలో సమాధానం ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.గ్రామంలో నివాసముండి అందుబాటులో ఉండాల్సిన ఆరోగ్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అవస్థలకు గురవుతు న్నారంటు ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో ఆశా వర్కర్ తన భర్తతో ఇంటి వద్దకు వచ్చి ఎం ఎల్ హెచ్ పి ఏఎన్ఎం లకు ఫోన్ చేయవద్దని తానే మాత్రలు మందులు అందజేస్తానని అవహేళనగా మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.కావున అధికారులు స్పందించి నిర్లక్ష్య ధోరణిలో ఉన్న ఆరోగ్య సిబ్బందిపై తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతన పెన్షన్ విధానానం తో కార్మికులకు నష్టం

– సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ భారీ నిరసన ప్రదర్శన



ఇబ్రహీంపట్నం, జూలై 12 (వార్తా ప్రభ ప్రతినిధి):– నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ పిలుపు మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు మెయిన్ గేటు వద్ద కార్మికులు శుక్రవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి ఎం.వి.ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానం వల్ల కార్మికులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు రిటైర్డ్ అయిన తర్వాత వారి జీవితకాలం ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగాలంటే కార్మికులకు పెన్షన్ అవసరం ఉందన్నారు. కార్మికులు తమ తెలివితేటలను, సేవలను రైల్వేకు చేసినందుకు రిటైర్మెంట్ తర్వాత ప్రతి కార్మికుడుకి సామాజిక, ఆర్థిక, న్యాయపరమైన భరోసా ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కొత్త పెన్షన్ విధానం వల్ల కార్మికులకు ఎలాంటి గ్యారెంటీ లేదన్నారు. కార్మికులు దాచుకున్న సొమ్మును షేర్ మార్కెట్ లో పెట్టడం వల్ల మార్కెట్ హెచ్చుతగ్గులతో కార్మికులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పెన్షన్ విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ఈ నెల 15న ఢిల్లీలో ఎన్ జేసీ రైల్వే బోర్డుల మధ్య జరుగు చర్చలు సఫలీకృతం కావాలని ఆశిస్తున్నామన్నారు. ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొని పూర్తి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్కల శ్రీనివాసరావు, అసిస్టెంట్ డివిజన్ సెక్రటరీ కె.రామయ్య, బ్రాంచ్ చైర్మన్ టి.సుబ్బారెడ్డి, ట్రెజరర్ కె.సురేష్ సిహెచ్.ఆనందబాబు, వేణుబాబు, డి.బాబు, కె.వి.ఎం.జి.కృష్ణ, నల్లూరి వేణు, ఏలియా రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం

ఇబ్రహీంపట్నం, జూలై 12( వార్తా ప్రభ ప్రతినిధి):– కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ఎంప్లాయీస్ సంఘ్ బ్రాంచి ఆధ్వర్యంలో 136వ డివిజనల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ సెక్రటరీ ఎం.జి.అరుణ్ కుమార్, డివిజనల్ ప్రెసిడెంట్ బాబు నాయక్, తిరుపతి, సికింద్రాబాద్, లాలాగూడ వర్క్ షాపు బ్రాంచిల నాయకులు పాల్గొని పలు రైల్వే కార్మిక సమస్యలపై చర్చించారు. రైల్వే కార్మికుల సమస్యలపై ఎన్ఎఫ్ఐఆర్ అండ్ ఎస్ సీఆర్ఈ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య చేస్తున్న రాజీలేని పోరాటం మరువలేనిదన్నారు. కార్యక్రమాన్ని బ్రాంచి కార్యదర్శి, సీడబ్ల్యూసీ మెంబర్, డివిజన్ సహాయ కార్యదర్శి గద్దా సురేష్ పర్యవేక్షించారు. సమావేశానికి బ్రాంచ్ అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, అసిస్టెంట్ సెక్రటరీ గూడవల్లి సుధాకర్, ఎస్.బోయాజ్, లాలియా నాయక్, ఆర్.నాగమద్దయ్య, ఎం.డి.రబ్బాని, కె.శంకర్, బ్రాంచి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## .రెడ్డిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో యూనిఫాంలు, బెల్టులు, బ్యాగులు, టెక్స్ట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం




రెడ్డిగూడెం జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):మన ఊరు– మన బడిలి కార్యక్రమంలో భాగంగా నేడు రెడ్డిగూడెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు లిస్టూడెంట్ కిట్స్ ను పంపిణీ చేసిన రెడ్డిగూడెం తెదేపా మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదివే ముఖ్యమని చదువుకోవడం ద్వారానే మన లక్ష్యాలను నెరవేరుతాయి అని కాబట్టి అందరూ బాగా చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి. రమేష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.ధర్మశాల , జనలపాటి వేణుగోపాల్ రెడ్డి , పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి , బొమ్మిన కోటేశ్వరరావు , చాట్ల చందా,మల్లాది పోతురాజు, పార్దు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం

ఏపీజేఫ్ యూనియన్ నాయకులు సమావేశం



ఎమ్మిగనూరు జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని, అందుకు సంబంధించిన కార్యచరణను త్వరలో ప్రకటిస్తామని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీజే ఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సాయికుమార్ నాయుడు, రాష్ట్ర నాయకులు మధు సుధాకర్, శ్రీనివాసులు అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీజేఫ్ తాలూకా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్ట్ కి దక్కేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్ళ స్థలాలు, ప్రై పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీలు పాత్రికేయుల ప్రాథమిక అవసరాలని పేర్కొన్నారు. వీటి సాధన కోసం ప్రభుత్వంతో పోరాడి న్యాయం చేస్తామన్నారు. అలాగే జర్నలిస్టుల కోసం ఉద్దేశించిన చట్టాలను నీరుగార్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరముందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని, ఏ సమస్య వచ్చినా అందరూ ఏకతాటిపై నడిచి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు కథనాలను రాస్తూ ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిలా జర్నలిస్టులు పని చేయాలని వారు సూచించారు. అనంతరం ఏపీజేఫ్ ఎమ్మిగనూరు తాలూకా నూతన కమిటీని జిల్లా నాయకులు ప్రకటించారు. కార్యక్రమంలో ఏపీజేఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రఘునాథ్, ఏపీజేఫ్ ఎమ్మిగనూరు శాశ్వత అధ్యక్షులు ఫరూక్, సీనియర్ నాయకులు గిప్సన్, ఆదోని డివిజన్ అధ్యక్షులు నరసప్ప నందవరం మండల ఏపీజేఫ్ నాయకులు అధ్యక్షులు రాజు ఉపాధ్యక్షులు ఈరన్న నాగేష్ కోశాధికారి హనుమంతు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఖలీల్ గోవిందు రుక్మాన్ పార్థ సారథి ఎర్రన్న భీమన్న తదితరులు పాల్గొన్నారు.


## వైద్య సేవల్ని నిబద్ధతతో అందించండి లేకుంటే చర్యలు తప్పవు- కాగిత

కృత్తివెన్ను: జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం చినపాండ్రాక గ్రామంలో గల 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేసారు తనిఖీలో భాగంగా కృష్ణ ప్రసాద్ ఆసుపత్రిలో గల కొన్ని వైద్య సేవ విభాగాలను పరిశీలించారు. డాక్టరు హాస్పిటల్ లో లేరని, మహిళా గర్భవతులు జిల్లా కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకుని వస్తున్నారని, రోగులకు ఇచ్చే మాత్రలు సరిపడా రావటం లేదని, సెలైన్ సీసాలు కూడా అందుబాటులో లేవని తదితర ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని, రోగులకు తక్షణమే వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకోకుంటే కఠిన చర్యలు తప్పవని వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే కాగిత హెచ్చరించారు.మెడిసిన్ కొరతను అధిగమించాలని,రోగులను పట్టించుకోకుండా, తమ తమ గదులకే పరిమితమైనట్లు తన దృష్టికి వచ్చినట్లయితే వేరే ప్రదేశాలకు బదిలీ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాసేపు వైద్య సిబ్బందితో చర్చించిన కాగిత సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమైన వైద్య సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వీటన్నింటికీ సంబంధించిన వివరాలను పై అధికారులకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి -ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం : జులై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా గ్రామాల్లో అంటువ్యాధులుప్రభలే ప్రమాదం పొంచి ఉన్నందున తక్షణమే అన్ని గ్రామాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం గన్నవరం ఎండిఓ కార్యాలయంలో నియోజవర్గ స్థాయి లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని డ్రైనేజీల్లో పూడిక తీసి మురుగునీరు పారుదల అయ్యేలా చూడాలన్నారు. రోడ్ల వెంట మురుగునీటి కుంటల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియావంటి అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున దోమల నివారణ పై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలన్నారు. నీటి కాలుష్యాన్ని నివారించి, సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల వెంట చెత్త చెదరం లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సూచించారు. ఆరోగ్యశాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఆక్రమణలపై కఠిన చర్యలు కమిషనర్ వెంకటరావు హెచ్చరిక



**కాకినాడ,జూలై 12 (వార్తాప్రభ) :** కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు హెచ్చరించారు. స్థానిక జయేంద్ర నగర్ ప్రాంతంలో కార్పొరేషన్ స్థలాన్ని ఆక్రమించి చేసిన నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది శుక్రవారం తొలగించారు. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంక్రోచ్మెంట్ చట్టం ప్రకారం కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేయడం నేరమన్నారు. అటువంటి వ్యక్తులు స్వచ్ఛందంగా నిర్మాణాలు తొలగించాలని ఆదేశించారు. లేని పక్షంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఆక్రమణలు తొలగించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్పొరేషన్ తరపున ఆక్రమణలను తొలగించే క్రమంలో జరిగే నష్టాలకు యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలోనే మున్సిపల్ స్థలాల్లోని ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

**ఖాళీ స్థల యజమానులకు నోటీసులు..** కొన్ని ఖాళీ స్థలాల్లో చెత్త, నిలువనీరు,పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని తక్షణమే తొలగించాల్సిందిగా ఆయా స్థల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు తెలిపారు. స్థలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల దోమల వృద్ధి చెంది ప్రజారోగ్యానికి భంగకరంగా మారి , అనేక సీజనల్ వ్యాధులకు కారణమవుతున్నాయన్నారు. ఈ విషయంలో స్థల యజమానులు స్పందించకపోతే జరిమానాలు విధించడంతోపాటు ఆయ స్థలాల్లోని చెత్తను నగరపాలక సంస్థ తరపున తొలగించి అందుకు అయ్యే ఖర్చును వారి నుంచే వసూలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న పూడికతీత పనులను కూడా కమిషనర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డా. పృధ్విచరణ్ శానిటరీ సూపర్వైజర్ రాంబాబు,శానిటరీ ఇన్స్పెక్టర్ లాజర్, ఆయా సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

# ఆపన్నులకు సహాయం అందిస్తున్న మానవత



**హనుమాన్ జంక్షన్, జూలై 12 (వార్తాప్రభ) :** ఎక్కడ ఎవరికి ఏ అపద వచ్చినా మేమున్నామంటూ ముందుకు వచ్చి తనవంతుగా ఆర్థికంగా ఆదుకుంటున్న హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పలువురి అభినందనలు అందుకుంటుంది. హనుమాన్ జంక్షన్ కు చెందిన యజ్ఞవరపు శ్రీనివాసరావు తాపీ పని చేసుకుంటూ తన జీవితాన్ని వెళ్లదీస్తున్నాడు. కులిపని కి ఆటోలో వెళుతుండగా రోడ్ ప్రమాదం జరిగింది? ఈ ప్రమాదంలో శ్రీనివాస రావు కాలు నుజ్జు నుజ్జు అయ్యింది. విషయం తెలిసిన మానవత శుక్రవారం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి 8,500 రూపాయలు అందజేశారు. (సంస్థ 5,000,సభ్యులు 3,500) కలిపి అందించారు. ఈ కార్యక్రమంలో మానవత వ్యవస్థాపక సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, గూడపాటి జయరామచంద్రరావు,నాగాని కొండల రావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు, సుబ్బాచారి , పి వి చలం, దయాల ప్రభాకరరావు , జాన్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

**● రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారి చదువుకు సాయం**



**కాకినాడ,జూలై 12 (వార్తాప్రభ) :** నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని అలయన్స్ క్లబ్ అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అలై.వనుం శ్రీనివాసరావు అన్నారు. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ – డిస్ట్రిక్ట్ 106 – రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ అలై బాలా త్రిపురసుందరి అధ్యక్షతన రామకృష్ణా సేవా సమితిలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు క్లబ్ జోన్ చైర్మన్ లక్ష్మి నాగేంద్ర,బాలా త్రిపురసుందరిలు ముందు రావడం అభినందనీయం అని అన్నారు. విద్య ఎవ్వరూ దొంగిలించలేని ఆస్తి అని , ఆర్థిక భారంతో విద్యకు దూరం అయ్యే విద్యార్థులకు క్లబ్ అండగా నిలవాలని కోరారు. అనంతరం రామకృష్ణా సేవా సమితిలో 4వ తరగతి చదువుతున్న చిన్నారికి స్కూల్ ఫీజ్, పుస్తకాలు, యూనిఫాం,బ్యాగ్, షూస్ నిమిత్తం రూ10వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో జీఏఆర్. సతీష్ ,ఆర్ సీ. దుర్గా సుభద్ర,జెడ్సీ లక్ష్మి నాగేంద్ర, ప్రెసిడెంట్ బాలా త్రిపురసుందరి,ట్రెజరర్ రేవతి,క్లబ్ పిఆర్వో మణి, క్లబ్ సభ్యులు హేమలత, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కళాశాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కొండబాబు.




**కాకినాడ,జూలై 12 (వార్తాప్రభ) :** కాకినాడ లోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ బాలికల కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి రాజు అధ్యక్షతన ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమెన్స్ కాలేజీలో సీటు కోసం డిమాండ్ అధికంగా ఉండేదని క్లాస్ రూమ్ లేకపోవడం వలన సీట్లు సర్దుబాటు చేయవలసిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు కళాశాలకు నూతనంగా బిల్డింగు ఏర్పాటు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే విద్య కు అధిక ప్రాథమిక ఇవ్వడం జరుగుతుందని, రాబోయే కాలంలో కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి అనంతలక్ష్మి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మూర్తి రాజు, దన కృష్ణ, ఎం. సువర్చల, ఎం. వసంత, ప్రమీల రాణి, టీడీపీ నాయకులు చొక్కా గిరి, బడే కృష్ణ, సాయినాథ్, చంటి, మౌళి, ప్రవీణ్, సప్తగిరి , కోనాడ ప్రకాష్, గంటి కుసుమహరి, ఏ. సత్యానందరావు, కె.ఎస్ ప్రసాద్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి మరింత కృషి..

**● జగన్ కు వివరించిన వైసిపి నేత రమణారావు.**



**ఉప్పలగుప్తం,జూలై 12 (వార్తాప్రభ) :** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో చేసిన సంక్షేమం ,అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైసీపీ బలోపేతానికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జగన్ కు వివరించినట్టు అమలాపురం నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు తెలిపారు. తాడేపల్లి లోని జగన్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జగన్ ను రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులను జగన్ కు వివరించి రానున్న రోజుల్లో పార్టీని ఏ విధంగా మరింత బలోపితం చేయాలన్న విషయాలను జగన్ తో చర్చించినట్టు రమణారావు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా తాను పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి చేసిన కృషిని జగన్ కు సంపూర్ణంగా వివరించానని అందుకు జగన్ సంతోషం వ్యక్తం చేస్తూ అదే స్ఫూర్తితో పనిచేసి మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పాటుపడాలని సూచించినట్టు రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గం కు చెందిన పలువురు వైసీపీ సీనియర్ నాయకులను రమణారావు జగన్ కు పరిచయం చేయగా వారికి కూడా జగన్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్టు తెలిపారు.

# సూర్య బలిజ సంఘం సమావేశం



**అమలాపురం,జూలై 12 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అమలాపురం సూర్యబలిజ సంఘ సమావేశం గౌరవ అధ్యక్షులు మద్దుల రవి నాగేశ్వరావు, గౌరవ సలహాదారుడు ముద్దుల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం ఘనంగా జరిగింది. అమలాపురం సూర్యబలిజ సంఘ అధ్యక్షుడుగా భాస్కర్ల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా కాళే సురేష్, సెక్రటరీ గా యండమూరి శివకేశవ, జాయింట్ సెక్రటరీ పందిరి శ్రీనివాస్, ట్రెజరర్ ధరణికోట శ్రీనివాసరావు,అధికార ప్రతినిధి కాళే వెంకటేశ్వరావు( వెంకన్న), కార్యవర్గ సభ్యులుగా కోటిపల్లి వీరబాబు,గూడూరి సురేష్,సరిదే రమణ, దుగ్గిరాల లక్ష్మీ నరసింహారావు,ఘంటసాల వీర వెంకట సత్యనారాయణ, యండమూరి రాము, వాల్మీకి వీర్రాజు, అన్నాబత్తుల సత్తిబాబు సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాటిపాక గ్రామ సర్పంచ్ కోటిపల్లి రత్నమాల, తాటిపాక గ్రామ సూర్యబలిజ సంఘ మాజీ అధ్యక్షుడు మద్దుల కాసుబాబు, ఉమ్మడి తూగో జిల్లా సూర్యబలిజ సంఘం అధికార ప్రతినిధి కాళే వెంకటరత్నం,వైకె. అంజిబాబు( చెన్నై ) హాజరైనారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యబలిజ సంఘం కులస్తులు అన్ని రంగాలలో చైతన్య వంతులుగా ఎదగాలని ప్రజాప్రతినిధులు అధికారులు సహకారంతో సూర్యబలిజ కులస్థులు ముందుకు రాణించాలని కోరారు. ఆర్థిక, సామజిక, రాజకీయ రంగాలతో పాటు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలలో అర్హులైన సూర్యబలిజలకు వర్తింప చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సూర్యబలిజ కులస్తులను బిసి–డి నుంచి బిసి–ఏకు రిజర్వేషన్ వర్తింప చెయ్యాలని కోరారు. అలాగే ఈ ప్రమాణ స్వీకార సభలో సూర్యబలిజ లందరూ అందరూ కలిసి 3 తీర్మానాలు చేశారు. డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు ముఖ్య కేంద్రమైన అమలాపురంలో సూర్యబలిజ సంఘానికి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయం అందించాలన్నారు. ఉమ్మడి తూగో జిల్లా లో నామినేటెడ్ పదవుల్లో సూర్యబలిజ కులస్థులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నామినేటెడ్ పదవులు కేటాయించాలని సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే,ఎంపీలను కోరుతూ తీర్మానించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సూర్యబలిజ కులస్తులలో లబ్ధిదారులు అందరికీ కూడా చేరేలాగా చూడాలని తీర్మానం చేసారు. భాస్కర్రావు( చిన్నబాబు), కాళే కనిక లింగేశ్వరరావు, మద్దుల రమేష్ నాయుడు, మద్దుల తేజ, సరిదే రామరాజు,కోటిపల్లి హరీష్, కాలం రమణ,భాస్కర్ల యేసు రాజు, భాస్కర్ల నాగరాజు, యండమూరి సత్తిబాబు ( ఆటో ), యండమూరి గణేష్, నారింశెట్టి రఘు,దుగ్గిరాల గణేష్, యండమూరి శ్రీనివాస్, సరిదే పెద్ద వెంకన్న,చిన్నపువ్వుల జైరామ్,మద్దుల సంతోష్,గూడూరి అక్షేయ్ కుమార్, కోటిపల్లి పవన్ కుమార్,కోటిపల్లి సాయి,భాస్కర్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుకు కృషి : ఎమ్మెల్యే వెంకట్రావ్






**హనుమాన్ జంక్షన్,జూలై 12 (వార్తాప్రభ) :** గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ఐదేళ్లుగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని దీంతో అంతర్గత రహదారులు, తాగునీటి సమస్యలు వేధిస్తున్నాయని వీటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో ఎస్.ఎస్. మెడికల్ అండ్ ఫ్యాన్సీ దుకాణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా గ్రామానికి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావుకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వెంకట్రావ్ కు ఎదురేగి గ్రామంలోని పోలవరం కాలవ వద్ద కు పెద్ద సంఖ్యలో చేరుకున్న తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలుకగా, యువకులు బాణాసంచా కాల్చి, గజమాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పోలవరం కాలువ వద్ద నుండి పూలవర్షం కురిపిస్తూ,మేళతాళాలతో ట్రాక్టర్ ల ర్యాలీ నడుమ గాంధీబొమ్మ వద్దకు చేరుకున్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన వెంకట్రావు మాజీ సర్పంచ్ కలపాల జగన్మోహన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చెరువుగట్టుపై ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్రావ్ భారీ విజయం సాధించిన సందర్భంగా ఆయన అభిమానులు 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు, రాష్ట్రంలో ఉచితఇసుక ఇస్తూ ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి, హరికృష్ణ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మల్లవల్లి పారిశ్రామిక వాడ లో పూర్తిస్థాయి పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామికవేత్తలతో పలు దఫాలు సమావేశం అయినట్లు ఆయన వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చని ఆయన తెలిపారు. గన్నవరం లో ఐటి సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు వెంకట్రావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, దయాల రాజేశ్వరరావు, తుమ్మల ఉదయ్, యనమదల సుధాకర్, ముల్పూరి సాయికళ్యాణి, చల్లగుళ్ల లోకేశ్వరరావు, వీరమాచినేని సత్యప్రసాద్, కాటూరి విజయభాస్కర్, కుమార్, చల్లగుళ్ల పాండురంగరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



**పెడన,జూలై 12 (వార్తాప్రభ) :** తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కానూరు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వద్ద మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అధ్యక్షతన వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలతో కలసి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు . ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయి సుస్వర మాట్లాడుతూ పిల్లలలో అరుదుగా వచ్చే నీళ్ళ విరోచనాలు అతిసారం వ్యాధులకు ఐదు సంవత్సరముల లోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులకు 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు 14 జింక్ మాత్రలను ఇవ్వటం ద్వారా వారికి అవసరమైన వెంటనే ఒ ఆర్ యస్ ద్రావణాన్ని తయారు చేసుకొని విరోచనానికి వెళ్లిన ప్రతిసారి బిడ్డకు తప్పనిసరిగా త్రాగించవలనని తెలియజేసినారు .దీనితోపాటు 14 రోజులు జింక్ మాత్రలను ఇవ్వటం వలన అతిసారవ్యాధి యొక్క వ్యవధి మరియు తీవ్రత తగ్గి ఎక్కువ కాలం వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటారన్నారు. వంట చేసేముందు ఆహారం తినిపించేముందు, పిల్లల మలము లేదా మరుగుదొడ్డిని శుభ్రపరిచిన తరువాత సబ్బుతో చేతులను సుబ్ర పర్చుకోవలెననిరి. కలుషితము కాకుండా సురక్షితమైన మంచి నీటిని త్రాగవలెను. జిల్లా ఆరోగ్య విద్య విస్తరణాధికారి బి శివసా%శీ%బి రెడ్డి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటవలన కీటక జనత వ్యాధులైన మలేరియా ఫైలేరియా డెంగు చికెన్ గున్యా మెదడువాపు వంటి వ్యాధులను నియంత్రించవచ్చుననిరి. దోమ కాటు నుండి రక్షణ పొందుటకు దోమతెరలు మస్కిటో కాయిల్స్ వాడటం శరీర భాగాలను పూర్తిగా బట్టలతో కప్పి ఉంచుకొనుట ఇంటి కిటికీలు ద్వారాలకు మెషలును ఏర్పాటు చేయుట ఉదయం మరియు సాయంత్రం వేళల్లో దోమలు ఇంటిలోనికి ప్రవేశించకుండా తలుపులు, కిటికీలు రెండు గంటల పాటు మూసివేయుట చేయవలసినదిగా ప్రజలను కోరడమైనది .బాలిక విద్య హక్కు చట్టం ప్రతినిధులు మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజం కావాలంటే స్త్రీకి విద్య చాలా ప్రధానమైనది అని తెలియజేసినారు .ముగింపు సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య సిబ్బందికి గ్రామస్తులు తరఫున తమ సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చెక్కా లక్ష్మీ గ్రామ పెద్దలు, ప్రజలు వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆకూరి శ్రీనివాసరావు ఎన్ .శ్రీదేవి బి .నాగరాజు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది బాలికా విద్య హక్కు చట్టం ప్రతినిధులు పాల్గొన్నారు.

# "దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్" కాంపైన్ ను ప్రారంభించిన ఐటిసి మంగల్ దీప్




**నెల్లూరు,జూలై 12 (వార్తాప్రభ) :** భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐ టి సి మంగల్దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' (మనస్ఫూర్తిగా భగవంతునితో మాట్లాడండి) ను అనగా 'భగవంతుడ్ని మీకు సన్నిహితమైన వ్యక్తిగా చేయండి' అని అర్థం ఇచ్చే తమ కాంపైన్ ను ప్రకటించింది. ఈ విలక్షణమైన కాంపైన్ భగవంతునితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం చేస్తుందని కాంపైన్ విడుదల గురించి ఐటీసీ మ్యాచెస్ & అగరబత్తి బిజినెస్ (ఎంఏబీ) ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు. ఇది మనస్ఫూర్తిగా సంభాషణలు చేసే ఇద్దరు సన్నిహిత వ్యక్తుల మధ్య ఉన్న సంబంధంలాగా మనుష్యులు భగవంతునికి మధ్య సంబంధాన్ని ఉదాహరిస్తుందన్నారు. ఈ కాంపైన్ తో, బ్రాండ్ కొత్త స్థానం అనుసరిస్తుందనీ, దీనిలో విభిన్నమైన జీవితాలు, సంస్కారాలు, నమ్మకాలు, ఆధ్యాత్మికత, భక్తిని వ్యక్తీకరించే మార్గాలు ఉంటాయన్నారు. ఈ కాంపైన్ ను లక్ష్యభరితమైన ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్ ను ఐ టి సి మంగల్దీప్ విడుదల చేసిందన్నారు. ఈ కాంపైన్ గురించి ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి మాట్లాడుతూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 10 జులైన నుండి ప్రసారమయ్యే ఫ్లాగ్ షిప్ టీవీసీ (యాడ్) విడుదల చేసిందన్నారు. ఈ కొత్త స్థానం గురించి ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ కార్యకలాపాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

# ఎండిఓ ఆఫీస్ లో ఎమ్మెల్యే నాయకర్ కు ఘన స్వాగతం



**నరసాపురం,జూలై 12 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యేగా తొలిసారిగా మండల ఆఫీసు సందర్శించిన నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కు ఎండిఓ మరియు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. శుక్రవారం నరసాపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హాజరై పలు అంశాలపై మాట్లాడారు. అవినీతి రహిత పరిపాలన అందించాలని అన్నారు. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తాగునీరు పూర్తిస్థాయిలో అందిస్తామని, పారిశుధ్యం మెరుగుపరుస్తామని ఆయన తెలియజేశారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు. తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఎంపిపి సోని, జెడ్పీటీసి రాధాకృష్ణ, ఎంపీడీవో, ఎంపీటీసీలు సర్పంచులు నరసాపురం నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీరమహిళలు తదితరులు ఉన్నారు.

# త్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థులకు అభినందన..





**హనుమాన్ జంక్షన్,జూలై 12 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల వీరవల్లి లంక వీరయ్య జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో పదో తరగతి చదివిన ఇద్దరు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించారు. నెరుసు దినేష్ చంద్ర 578/600 గొట్లాపు భార్గవి 575/600 మార్కులు సాధించి ట్రిపుల్ ఐటికి అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు విద్యార్థులు , తల్లిదండ్రులకు సత్కారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ప్రభుత్వ పాఠశాల్లో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినడం మంచి క్రమశిక్షణ చదువుకోవడం వల్లనే పదో తరగతిలో మంచి మార్కులు సాధించారని తెలిపారు. తద్వారా సాంకేతిక విద్యకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.. ప్రభుత్వం పాఠశాల పై నమ్మకం ఉంచి పిల్లలను చదివించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీట్లు సాధించిన విద్యార్థులు నెరుసు దినేష్ చంద్ర,గొట్లాపు భార్గవి వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖఅధికారి రామ్ బాలసింగ్ మండల విద్యాశాఖ అధికారి –2 బి సరేష్ కుమార్ సర్పంచ్ పిల్లా అనితా రామారావు గ్రామ అభివృద్ధి కమీటి అధ్యక్షుడు గుండపనేని ఉమావరప్రసాద్, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర పేరేంట్స్ కమీటి అలుగుల దేవా ప్రధానోపాధ్యాయరాలు నిర్మల తో పాటు పలువురు ఉపాధ్యాయలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారిన అనధికార చేపల విక్రయాలు - అరికట్టాలంటూ కోర్టు మెట్లు ఎక్కిన కూనపరెడ్డి






**పెడన,జూలై 12 (వార్తాప్రభ) :** పట్టణంలో అనాధికార చేపల విక్రయాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రధాన రహదారుల పక్కన మత్స్య విక్రయాలను అరికట్టాలని స్థానిక ప్రముఖుడు కూనప రెడ్డి వెంకటేశ్వరరావు ఇందుకు బాధ్యులైన 11 మంది మీద ఫిర్యాదు చేస్తూ కోర్టును ఆశ్రయించారు. వీరిలో ఏడుగురు వ్యాపారులు కాగా మిగతావారు అధికారులు. కోర్టులో పిటిషన్ వేసిన అనంతరం ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి అనధికార విక్రయాల షాపులను తొలగించాలని ఆ మేరకు కోర్టు నుంచి ఆదేశాలు వచ్చాయి. అయితే మున్సిపల్ అధికారులు కోర్టు ఆదేశాల తర్వాత విక్రయాలను కొంతమేర మాత్రమే కట్టడి చేశారని వెంకటేశ్వరరావు ఆవేదన చెంది మ–రోసారి కోర్టు తలుపులు తట్టారు. ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని వెంకటేశ్వరరావు కోర్టు దిక్కరణ కింద మున్సిపల్ అధికారులపై మరో ఫిర్యాదు చేశారు. బంటుమిల్లి రోడ్డు నుంచి మఠం వీధికి వెళ్లే దారిలో ఒక ప్రైవేటు బిల్డింగులో చాపల విక్రయాలు సాగుతూ ఉండటం వల్ల ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోందని కూనపురెడ్డి కోర్టు మెట్లు ఎక్కారు. అంతేకాకుండా ట్రాఫిక్ కూడా అంతరాయం కలుగుతుంది అని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఒక పర్యాయం ఈ విక్రయాలను అధికారులు అసంపూర్తిగా అరికట్టారు. మరో ఇద్దరు వ్యాపారులు తిరిగి అదే ప్రాంతంలో విక్రయాలను కొనసాగిస్తూ వచ్చారు. ఈ సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని భావించిన ఫిర్యాది దారుడు కూనపు రెడ్డి మరోసారి కోర్టు తలుపులు తట్టారు. ఈనెల 18వ తేదీన తమ ఎదుట హాజరు కావాలని కోర్టు మున్సిపల్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. అయితే షాపులు కొనసాగిస్తున్న ఇద్దరి గురించి మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్యను వార్తా ప్రభ వివరణ కోరగా ఫిష్ ఆంధ్ర కోటాలో వారికి అనుమతులు ఉన్నాయని తెలిపారు. అది కాకుండా విక్రయాలు జరిగే ప్రదేశం ఫిర్యాదుదారుడికి సంబంధించినది కాదని అన్నారు. మత్స్య శాఖ అధికారి సాయి కూడా ఈ అంశంపై వివరణ ఇస్తూ మున్సిపల్ అధికారుల సూచన మేరకే తాము అనుమతి ఇచ్చామని తెలిపారు. అయితే వీరి వాదనను కూనపరెడ్డి తీవ్రంగా కండిస్తున్నారు. కోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాత ఫిష్ ఆంధ్ర షాపులకు ఎలాంటి అనుమతులు రాలేదని ఆయన వాదిస్తున్నారు. పూర్తిస్థాయిలో చేపల విక్రయాలు అరికట్టకపోతే తాను ఎంత దూరమైనా వెళతానని కూనప రెడ్డి హెచ్చరించారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులను తొలగించాలని కోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ అధికారులు డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారు అని అన్నారు..

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

● ప్రజా కృతజ్ఞతా సభలో ఎంపీ బాలశౌరి, ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,జూలై 12 (వార్తాప్రభ) :** రాష్ట్ర విభజన హక్కుల్లో భాగమైన బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరి మచిలీపట్టణానికి సాధించి రూ.లక్ష కోట్ల పెట్టుబడి, యువతకు 50వేల ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలో ప్రజా కృతజ్ఞత సభ జరిగింది. బందరు ఎంపిగా తనను అవనిగడ్డ ఎంఎల్ఏగా బుద్ధప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన అవనిగడ్డ నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఈ సభకు విచ్చేసి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలతో సీఎం చంద్రబాబు ప్రోత్సాహం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరి సాధిస్తామన్నారు. నాబార్డ్ నిధులతో ఎదురుమొండి బ్రిడ్జి, ఎడ్లంక వంతెన, రోడ్డు నిర్మిస్తామన్నారు. జల జీవన్ నిధులు, ఎంపీ నిధులు, అర్బన్ డెవలప్మెంట్ నిధులు, అమృత్-2 నిధులతో జిల్లాలో రానున్న 30-40 సంవత్సరాలలో పెరిగే జనాభా అవసరాలకు తగిన స్థాయిలో గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి పథకాలు నిర్మిస్తామన్నారు. గన్నవరం నియోజకవర్గంలో కొండల మధ్య నీటి నిల్వ ప్రాజెక్టు, ప్రకాశం బ్యారేజ్ దిగువన పెనమలూరు, అవనిగడ్డ నియోజకవర్గాల్లో మొత్తం ఎనిమిది టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు రెండు బ్యారేజీల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అమరావతి, పోలవరం పూర్తి చేసి, సమర్ధ పరిపాలన అందించి, రహదారులు అభివృద్ధి చేస్తే ప్రజలు కూటమికి భవిష్యత్తులో కూడా తిరుగులేని విజయాలు లభిస్తాయన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకూ అప్రతిహాత విజయం తమ కూటమికి లభించిందంటే అందుకు ప్రధాన కారణం ప్రజల సంపూర్ణ సహకారమేనన్నారు. అహంకారాన్ని, అన్యాయాన్ని ప్రజలు సహించరని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. దేశ చరిత్రలో నూరు శాతం స్ట్రైక్ రేట్ సాధించిన ఏకైక పార్టీగా జనసేన గెలుపు సాధించిందన్నారు. అనుభవం కలిగిన చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గ్రహించి తుఫానులాంటి పవన్ కళ్యాణ్ కూటమి ఏర్పాటుకు బాటలు వేయటంతో రాష్ట్ర ప్రజలు కూడా అద్భుతమైన విజయాన్ని అందించారన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో లభించిన అత్యధిక మెజారిటీ బాధ్యత పెంచిందన్నారు. నరకాసుర వధ గావించిన రాష్ట్ర ప్రజలు గ్రామగ్రామాన సంబరాలు చేసుకున్నారన్నారు. తమ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలు, అవినీతి సరిదిద్దుతామన్నారు. గత అక్రమాలు పునరావృతం కాకుండా ప్రతి కార్యకర్త, అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ అక్రమాలను ప్రోత్సహించని నాయకుడని తెలిపారు. తెల్ల కాగితంలాంటి జనసైనికులు ఎలాంటి మరకలు అంటించుకోవద్దన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్య సాధనకు నిధుల సాధనకు కృషి చేస్తామన్నారు. ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఎంపీ బాలశౌరి షటర్ల అభివృద్ధికి నిధులు తెస్తే స్థానిక నాయకులు సహకరించలేదన్నారు. ఎదురుమొండి బ్రిడ్జికి నిధులు తెస్తే ఏంచేశారో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ బాలశౌరి తెచ్చే ప్రతి గ్రాంట్ ద్వారా అభివృద్ధి పనులు చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఏడాది సమయం ఇస్తే నియోజకవర్గంలో రోడ్లు, ఇరిగేషన్, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ తీసుకోవటం తమ అదృష్టం అన్నారు. ఆయన సహకారంతో స్థానిక సంస్థలకు నిధులు, విధులు పునరుద్ధరణతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం వేగవంతం చేస్తామన్నారు. నూతన తాగునీటి చెరువుల తవ్వకానికి ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు భయ విముక్తి, స్వేచ్ఛాయుత వాతావరణం కోసం సమిష్టిగా ఓట్లు వేసి గెలిపించారని, తమ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మచిలీపట్నం జనసేన ఇంచార్జి బండి రామకృష్ణలకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సముచిత ప్రాధాన్యత ఇచ్చేలా తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు,నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, బందరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ,టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య జన్మదిన శుభాకాంక్షలు



**ఎమ్మిగనూరు,జూలై 12 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ 50 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ పుట్టినరోజు వేడుకలు స్నేహితులు, శ్రేయోభిలాషులు, నాయకుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం స్నేహితులు, శ్రేయోభిలాషులు పలువురు ఆనంద్ చైతన్య మాదిగను శాలువా కప్పి,పూలమాలలు వేసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి కోట ఆదెన్న, ఎల్ఐసి విజయ్ కుమార్, ప్రభాకర్, ఏసేపు సురేష్, గాలి సంసోను, జి దుబ్బన్న భాస్కర్ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుడు2: గుండెల్లో గునపాన్ని దించిన శంకర్




వార్తాప్రభ సినిమా..

శంకర్ దర్శకత్వంలో విశ్వనటుడు కమల్ హాసన్ కథానాయకుడిగా వచ్చిన భారతీయుడు2 చిత్రం ఈరోజు విడుదలైంది. 28 సంవత్సరాల క్రితం భారతీయుడు చిత్రం సంచలన విజయాన్ని సాధించింది. అందులోని ప్రతి సన్నివేశం, ప్రతి పాట అద్భుతంగా వచ్చాయి. సంగీతం ఇప్పుడు వింటున్నా కొత్తగానే అనిపిస్తుంది. అంతటి మ్యాజిక్ ను ఆ చిత్రం చేసింది. కానీ భారతీయుడు2 మాత్రం అటువంటి వేవీ చేయలేకపోయింది. పాటలు బాగోలేదు. సంగీతం గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. జైలర్ కు సంగీతం ఇచ్చిన అనిరుధ్ దీనికి సంగీతం ఇచ్చాడా? అని ఆశ్చర్యపోవడమే.

**లైవ్ లోనే చంపేస్తుంటాడు..** భారీగా పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. సినిమా చూసినవారంతా సోషల్ మీడియాద్వారా రివ్యూలు ఇచ్చేస్తున్నారు. అందరూ 1.5, 2, 2.25కు మించి ఎవరూ ఇవ్వడంలేదు. కమల్ సినిమా మొదలైన అరగంట వరకు రాడు. వచ్చిన తర్వాత సేనాపతి వచ్చాడనే భావన ప్రేక్షకుల్లో కలగలేదు. రకరకాల గెటప్పుల్లో వచ్చి అవినీతికి పాల్పడేవారిని కమల్ చంపుతుంటాడు. ఈ సినిమాలో అంతకుమించిన వేరే పని కూడా హీరోకు లేకుండా చేశాడు శంకర్. ఈ సినిమాలో మర్మకళను ఇష్టం వచ్చినట్లు దర్శకుడు ఉపయోగించారు.

**భారతీయుడు పరువు తీశారు** శంకర్ సినిమాల్లో ఉండే ఎమోషన్ కూడా లేదు. సినిమా కథను రెండు భాగాలుగా కాకుండా ఒక భాగంలోనే చెబితే బాగుండేది. పార్ట్ 3 కోసం పార్ట్ 2 తీసినట్లుగా అనిపిస్తోంది. సినిమా చూసే ప్రేక్షకులకు ఎక్కడా సినిమా చూడాలనే ఆసక్తే కలగదు. కమల్ కంటే బాగా నటించాలని సిద్ధార్థ్ తాపత్రయపడ్డాడేకానీ ఆయన ముందు ఈయన నటన ఎంత?. సూర్య.. ఇలా కనపడి అలా మాయమయ్యాడు. రకుల్ ప్రీత్ సింగ్ పాత్ర సహాయపాత్రకు తక్కువ అన్నట్లుగా ఉంది. హీరోను పట్టుకోవడానికి బాబీసింహా ప్రయత్నించి విఫలమవుతుంటాడు. లైవ్ లో కమల్ అందరినీ చంపేస్తుంటే సీబీఐ గుడ్లప్పగించి చూస్తుంటుంది. వేలమంది జూనియర్ ఆర్టిస్టులను పెట్టి భారీగా సన్నివేశాలు తీశాడు. ఖర్చు దేనికి పెట్టారు? ఎంత పెట్టారు? అన్న ప్రశ్నలకు శంకర్ దగ్గర కూడా సమాధానం ఉండదు. కథ, స్క్రీన్ ప్లే విషయంలో దర్శకుడు పూర్తిగా విఫలమయ్యాడు. అద్భుతమైన కళాఖండం లాంటి సినిమాకు సీక్వెల్ అని ఆ సినిమాకు ఉన్న పేరును చెడగొట్టారు.

# సమంతను ఘోరంగా అవమానించిన అక్కినేని ఫ్యామిలీ..?





హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిన విషయమే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకోవడం జరిగింది. తెలుగు ఇండస్ట్రీలో సమంత -నాగచైతన్య జంట బెస్ట్ పెయిర్గా నిలుస్తుందని అందరు భావించారు. కాని వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు. అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేశారు. విడాకులపై నాగచైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కాని సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే వీరిద్దరు ఇక కలవరని భావించిన నాగార్జున ఫ్యామిలీ సమంత జ్ఞాపకాలు లేకుండా చేశారని తెలుస్తోంది. ఇన్నాళ్లు వీరు కలుస్తారని అక్కినేని ఫ్యామిలీకి ఎక్కడో ఒక చిన్న ఆశ ఉండేదట. ఆ ఆశతోనే సమంతకు సంబంధించిన కొన్ని జ్ఞాపకాలు వారి ఇంట్లో అలానే దాచుకున్నారట. ఇక మీదట వీరిద్దరూ కలవరని తెలుసుకొని అక్కినేని ఇంట్లో సమంతకు సంబంధించిన కొన్ని ఫోటోలను వారి స్టోర్ రూమ్ నుంచి తీసేశారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వార్త నెట్టింట వైరల్గా మారింది. ఇక విడాకులు అనంతరం నాగ చైతన్య చాలా సెలక్టివ్గా సినిమాలు చేస్తున్నట్టు కనిపిస్తున్నారు. నాగ చైతన్య ప్రస్తుతం తాండేల్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాకు చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా సెట్స్ మీద ఉండగానే మరో సినిమాకు నాగ చైతన్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. విరూపాక్ష సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ డైరెక్టర్ గా మారిపోయిన కార్తీక్ దండు దర్శకత్వంలో ఒక సినిమాకి చేయడానికి నాగ చైతన్య రెడీ అయ్యాడు. విరూపాక్ష మాదిరిగానే ఈ సినిమా కూడా హారర్ జోనర్లో తెరకెక్కబోతుంది. సమంత సైతం బాలీవుడ్ వెబ్ సిరీస్తో పాటు, తమిళంలో విజయ్ సినిమాలో నటిస్తోంది.

# సీఎం చంద్రబాబు కృషి ఫలితంగానే.. కృష్ణా డెల్టా పరివాహక రైతులు సుభిక్షంగా ఉన్నారు..

● గుడ్లవల్లేరు ఛానల్ వద్ద గోదావరి నీటికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.. డెల్టా దిగువ ప్రాంతాలకు త్రాగు మరియు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి మరియు పార్టీ నేతలు..





**గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు కృషి ఫలితంగానే.. కృష్ణా డెల్టా పరివాహక రైతుల సుభిక్షంగా ఉన్నారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు లు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం గుడ్లవల్లేరు ఛానల్ వద్ద గోదావరి నీటికి.. పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత రైతులతో కలిసి కృష్ణ ప్రసాద్, రావీ లు డెల్టా దిగువ ప్రాంతాలకు త్రాగు మరియు సాగునీరు విడుదల చేసారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నాడు ముందు చూపుతో చంద్రబాబు పట్టిసీమ కట్టకుంటే..నేడు డెల్టా ప్రజలు త్రాగునీటికి కూడా కష్టపడాల్సి వచ్చేదన్నారు. ముఖ్యంగా రైతులు, ప్రజలు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తూన్నరన్నారు. అసమర్ధ వైకాపా ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ చేతకాక పోవడంతో రైతులు ఎంతో నష్టపోయారు. దుర్మార్గ వైకాపా ప్రభుత్వం.. గోదావరి నీటిని సముద్రం పాలు చేసిందన్నారు. గ్రామాల్లో త్రాగునీటి చెరువులు నిండిన తర్వాత... పొలాలకు నీటిని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నీటి సంఘాలను నిర్వీర్యం చేయడంతో.. ఎక్కడికక్కడ కాలువల్లో సమస్యలు తిష్ట వేశాయన్నారు. రైతాంగానికి నీరు అందించేవారు కాదు.. ఏదో కష్టపడి సాగు చేసుకుంటే.. పంటను కొనడానికి గత ప్రభుత్వం అనేక షరతులు విధించి... రైతన్నలను కష్టాలపాలు చేసేదన్నారు. డెల్టా పరిధిలోని చివరి భూములకు కూడా సాగు నీటిని అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కాలువలు, డ్రైనేజీల్లో సమస్యల పరిష్కారానికి షార్ట్ టెండర్లు పిలిచాం.. త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు, పలువురు టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్ల పంపిణీ



**గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :** సమాజ సేవ ట్రస్ట్ చైర్మన్ పంతగాని సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లమిల్లి డేవిడ్ రాజు 6 వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం.. కుమారుడు నల్లమల్లి ప్రకాష్ అనాధలైనటువంటి వృద్ధులు, పేదలు, వికలాంగులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తండ్రి పేరిట సేవా కార్యక్రమం నిర్వహించిన ప్రకాష్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శేఖర్, సుభాని, వేణు తదితరులు పాల్గొన్నారు.




**పాఠశాలలకు రోటరీ వితరణ..** శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు పిన్నమనేని నగర్ మరియు బాలకృష్ణ నగర్లలో విద్యార్థులకు తెలుగు అక్షరమాల, తెలుగు గుణింతాలు, అచ్చులు, హల్లులు, ఆంగ్ల సంఖ్యలు, గణిత పట్టికలు మొదలగు ఫ్లెక్సీ చార్టులు, రోటరీ పూర్వ అధ్యక్షులు ముళ్ళపూడి రమణమూర్తి గారి సౌజన్యంతో క్లబ్ తరపున అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు పూర్వాధ్యక్షులు ముళ్ళపూడి రమణమూర్తి, సీనియర్ సభ్యులు ఎ.జె.ప్రసాద్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, నాగబాబు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

-గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :




# వాహన చోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలి

● సివిల్ జడ్జి సుధారాణి





**గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవా సంస్థ వారీ ఉత్తర్వుల ప్రకారం శుక్రవారం స్థానిక గౌరీ శంకర్ పురం నందు ఆదిత్య డిగ్రీ కాలేజ్ లో హెల్మెట్ ధారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) శ్రీమతి ఎమ్. సుధారాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ.. వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, టూ వీలర్ వాహనం నడిపే వారు విధిగా హెల్మెట్, అలాగు ఫోర్ వీలర్ వాహనాలు నదిపే వారు తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలియపరుస్తూ.. ప్రతి ఒక్కరూ మోటారు వాహనాల చట్టాలను గౌరవించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అవగాహన కల్పించినారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణ రెడ్డి, మరియు అకాడమిక్ డైరెక్టర్ బిఈవిఎల్. నాయుడు, మరియు ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ రవీంద్ర బాబు విద్యార్థులను ఉద్దేశిస్తూ ద్విచక్ర వాహనాల మీద ప్రయాణం చేస్తున్నప్పుడు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సమావేశం లో ది ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్, పానల్ లాయర్ ఆఫ్ ది ఎంఎల్ఎస్ సి, ఆల్ ద పారా లీగల్ వాలంటీర్స్, వైస్ ప్రెసిడెంట్ అజయ్, సిఐ రమేష్, వన్ టౌన్ ఎస్ఐ గౌతమ్, టూ టౌన్ ఎస్సై నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగర రావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి :** ఏజికే స్కూల్ లో గుడివాడ రెండవ పట్టణ పోలీసు వారిచే రోడ్డు భద్రత నిబంధనలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఉదయం జరిగిన అవగాహన కార్యక్రమం నందు విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా లైసెన్స్ కలిగి వుండాలని, టూ వీలర్ వాహనం నడిపే వారు విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ మోటారు వాహనాల చట్టాలను గౌరవించి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమం లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుడివాడ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు, గుడివాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వామి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188